నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 25, ఏప్రిల్ 2023 16 పేజీలు


# తిరుమలగిరి మార్కెట్‌కు భారీగా ధాన్యం రాక

తిరుమలగిరి 24 ప్రభాతవార్త

తిరుమలగిరి మార్కెట్‌కు సోమవారం భారీగా ధాన్యం వచ్చిందని ఇన్‌చార్జి సెక్రటరీ సురేష్‌కుమార్ తెలిపారు. 24723 బస్తాల ధాన్యం వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సీజన్‌లో ఇంత భారీ మొత్తంలో రావడం ఇదే మొదటిసారని ఆయన తెలిపారు.



2లో...



2లో...

- బీజేపీ అంటేనే మతతత్వ, జూటా పార్టీ
- ప్రజల మధ్యన విభజన చిచ్చుకు బిజేపీ కుట్ర
- పెట్టుబడిదారుల స్వార్థం కోసం దేశాన్ని ఫణంగా పెడుతున్న మోదీ
- దేశానికి గొప్ప చైతన్యాన్ని అందించిన సాయుధ పోరాటం తెలంగాణది
- తెలంగాణ ప్రజలు బిజేపీ లాంటి దొంగ పార్టీని నమ్మరు
- బీజేపీ దుర్మార్గాలు ఈ గడ్డ మీద సాగవు

# రానున్న ఎన్నికల్లో బిజేపీకి డిపాజిట్లు రావు

## ఉన్న మూడు సీట్లు కూడా గల్లంతే

భువనగిరి, ప్రభాతవార్త : ప్రజల మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను విభజించే కుట్రలకు భారతీయ జనతా పార్టీ తెరలేపిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆరోపించారు. మెజార్టీ ప్రజలను రెచ్చగొట్టేది బిజేపీ రాజకీయ ప్రయోజనాల కొరకేనని

# నేటి నుంచి పాఠశాలలకు సెలవులు




2లో..

- ఆన్‌లైన్ ప్రగతి పత్రాల పంపిణీ
- పేరెంట్స్ సమావేశాల నిర్వహణ

నడిగూడెం, ప్రభాతవార్త ; 2022-23 విద్యా సంవత్సరం ప్రశాంతంగా ముగిసింది. నేటి నుండి జూన్ 11 వరకు పాఠశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. తిరిగి జూన్ 12న పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి, రెండు విద్యా సంవత్సరాలు కరోనా కారణంగా విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకే పరిమితమయ్యారు. దీంతో నష్టపోయారు. ఈ విద్యా సంవత్సరం మాత్రం ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తి అయింది. విద్యాశాఖ విడుదల చేసిన క్యాలెండర్ ప్రకారం విద్యా సంవత్సరం కొనసాగింది. 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సైతం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి అయ్యాయి.



2లో...

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకట్‌రావు

# ప్రజావాణి అర్జీలపై సత్వర చర్యలు చేపట్టాలి

- అకాల వర్షాల వలన తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం
- పంట నష్టాన్ని అంచనా వేసి ఆదుకుంటాం
- కలెక్టర్ వెంకట్‌రావు

# మహిళా సంఘాలకు లోకోస్ సేవలు





వివరాలు 2లో..

## మే నుంచి అందుబాటులోకి యాప్

## సమగ్ర సమాచారం ఒకేచోట

ప్రభాతవార్త-నల్లగొండ

పొదుపు మహిళల ఆర్థిక లావాదేవీలు మరింత పారదర్శకంగా ఉండటానికి దేశవ్యాప్తంగా కొత్తగా లోకోస్ యాప్(నేషనల్ పోర్టల్) అందుబాటులోకి తీసుకొచ్చారు. సంఘాల కార్యకలాపాల వివరాలు ఇకపై ఇందులోనే పొందుపరచనున్నారు. ఇప్పటివరకు పొదుపు సంఘాల వ్యవహారాలను రాష్ట్ర స్థాయిలో మదింపు, అనుశీలన చేసేవారు. కేంద్ర పేదరిక నిర్మూలన సంస్థ సూచన మేరకు దీన్ని అందుబాటులోకి తీసుకురావడంతో ప్రక్రియలో



2లో...

# మలేరియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

## -కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరి, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలో మలేరియా, కీటక జనిత వ్యాధుల నివారణ గురించి ప్రజలందరికి అవగాహన కల్పించి, వ్యాధులు రాకుండా

# వివేరా హోటల్‌ను ప్రారంభించిన మంత్రి



8లో...

## నేటి నుండి పాఠశాలలకు వేసవి సెలవులు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ విద్యా సంవత్సరంలతో కూడా కరోనా ప్రభావం ఏమైనా చూపుతుందేమోనని ఒక వైపు విద్యార్థులు, మరో వైపు తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పరిస్థితులు అనుకూలించడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో విద్యా సంవత్సరమంతా సాఫీగా జరిగింది. సోమవారం పాఠశాలలకు చివరి పని దినం కావడంతో పాఠశాలల్లో పేరెంట్స్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. ఎఫ్ఎ-1, 2, 3, 4, ఎస్ఎ-1, ఎస్ఎ-2 మార్కులను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. మార్కులు నమోదు చేయడంతో వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసి ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు అందజేశారు. పేరెంట్స్ సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశారు. సూర్యాపేట జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, కెజిబివి, ఆదర్శ పాఠశాలలు 958 ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి ప్రధానోపాధ్యాయులు పలు సూచనలిచ్చారు. ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డులు విద్యార్థులకు పంపిణీ చేయడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఇళ్ల విద్యార్థులను చదివించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు సూచించారు. ఇదిలా ఉండగా పాఠశాలల్లో మన ఊరు - మన బడి పనులు కొనసాగుతున్నాయి. జూన్ 1 నుండి బడి బాట కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ప్రభుత్వం నిర్వహిస్తుంది. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అధికారకంగా జరుపుతారు. ఈ నేపధ్యంలో జూన్ 1 నుండి నిర్వహించే బడి బాట కార్యక్రమం విజయవంతానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కూడా ఘనంగా నిర్వహిస్తారు. ఏది ఏమైనప్పటికీ విద్యార్థులు కొద్ది రోజుల పాటు తమ చదువులకు బ్రేక్ ఇచ్చి ఆట పాటలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇదిలా ఉండగా 2023-24 విద్యా సంవత్సరంలో సకాలంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం, అధికారులు ఇప్పటి నుండే చర్యలు చేపట్టారు. మొదటి విడతగా సూర్యాపేట జిల్లాలోని 968 పాఠశాలల్లో 63805 మంది విద్యార్థులు ఉండగా 5,79,090 పాఠ్య పుస్తకాలు అవసరం ఉన్నాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందజేసిన ఇండెంట్ ప్రకారం ఎన్ని పుస్తకాలు అవసరమో ముందుగానే అధికారులు నివేదికలు పంపారు. ఈ మేరకు జిల్లాకు మొదటి విడతగా 57,300 పుస్తకాలు జిల్లా కేంద్రానికి వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మిగిలిన పాఠ్య పుస్తకాలు కూడా సాధ్యమైనంత తొందరలో వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జూన్ 12 నాటికి పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేసేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. మొదటి విడతగా వచ్చిన పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రంలోని గోడౌన్‌లో భద్రపరిచారు. ప్రతి పుస్తకానికి వరుస సంఖ్య, క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. ఏది ఏమైనప్పటికీ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు సరిపడా పాఠ్య పుస్తకాలు ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ అందజేసేలా పక్కా ప్రణాళికతో అధికారులు ముందుకు సాగుతున్నారు.

## మహిళా సంఘాలకు లోకోస్ సేవలు

(మొదటి పేజీ తరువాయి..)

మార్పు వచ్చింది.

**ప్రత్యేక శిక్షణ..**

యాప్‌పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి అదనపు డిఆర్‌డిఓ, సిబిఓ ఆడిటర్ల, డిపిఎం సంస్థాగత వ్యవహారాలు చూపే అధికారులకు హైదరాబాద్ రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. వీరు మండలాల వారీగా తర్ఫీదు ఇస్తున్నారు. ఈనెలాఖరు నాటికి పూర్తిచేసి, మే నుంచి సంఘ సభ్యుల వివరాలను లోకోస్ యాప్‌లో నమోదు చేయడానికి కసరత్తు చేస్తున్నారు.

**పారదర్శకత పెంచాలే...**

పొదుపు సంఘాల వివరాలు, ఆర్థిక వ్యవహారాలను ఇది వరకు విఓఎలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు) నిర్వహించేవారు. ఒక్కో సంఘానికి ఒక్కొక్కరిని నియమించారు. వీరు సెర్ప్‌కు జవాబుదారీ ఉంటారు. విఓఎ కూడా సదరు సంఘంలో సభ్యురాలే కావడంతో పారదర్శకత లోపిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెర్ప్ ఉద్యోగినే జవాబుదారీగా చేసే పారదర్శకత పెరగడంతో పాటు సంఘాల పనితీరులో మెరుగైన ఫలితాలు ఉంటాయంటున్నారు.

**గతంలో వేర్వేరుగా..**

సంఘాల పనితీరు, ఆర్థిక లావాదేవీలు, ఇతర వివరాల నమోదుకు ఒక్కో రకం యాప్‌లో నమోదు చేసేవారు. ఇకపై అన్ని వివరాలను లోకోస్‌లోనే నమోదు చేయనున్నారు. పొదుపు సంఘాల్లో మహిళలు చేరినప్పుడు వారి ఆర్థిక స్థితిగతులు, తీసుకున్న అప్పులు, చెల్లించిన వడ్డీలు, సంఘ సభ్యత్వం తీసుకున్న తర్వాత ఆర్థికాభివృద్ధి, బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, చెల్లించిన వాయిదాలు, కుటుంబ ఆర్థికస్థితి, సామాజిక అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన, కొనసాగిస్తున్న వ్యాపారం, లాభాలవంటి వివరాలు ఇందులో ఉంటాయి. ఒక్కో సభ్యురాలికి సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో ఉంటుంది.

**వివరాలు పొందుపరుచుతాం..**

మహిళా సంఘాల సమాచారాన్ని లోకోస్ యాప్‌లో పొందుపర్చనున్నాం. హైదరాబాద్‌లో శిక్షణ పొందినవారు ప్రస్తుతం జిల్లాలో తర్ఫీదు ఇస్తున్నారు. యాప్‌లో మహిళల అన్ని వివరాలు నమోదవుతాయి.

## మలేరియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)



తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయాల్సిఉందిగా వైద్య ఆరోగ్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అదికారి ఆధ్వర్యంలో మలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమన శిబిరాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రారంభ దిశలోనే వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం వలన మలేరియా వలన కలిగే మరణాలను నివారించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా కేంద్ర ఆసుపత్రి నుండి జగదేవ్పూర్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.మల్లి కార్జున్‌రావు మాట్లాడుతూ .. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, వ్యాధి కారక లార్వాల ను ఎప్పటికప్పుడు నాశనం చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిం చాలని, ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వ్యాధుల పట్ల అవగాహన కల్పించవాల్సిఉందిగా ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారీ, జిల్లా రెవె న్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మలేరియా అదికారి డా.పోటు వినోద్, అసి స్టెంట్ మలేరియా ఆఫీసర్ ఎన్.మధుమోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేత

కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేట్, చనిపోయిన కార్మికులు కారుణ్య నియామకాల కోసం ధరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన వారి డిపెండెంట్లకు సోమవారం ఉదయం 11 గంటలకు కారుణ్య నియామక పత్రాలను ఏరియా ఇంచార్జి జీఎం సుధాకర్‌రావు అందజేయడం జరిగింది. వీరితో పాటు ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్



పాల్గొని వీటిని అందించారు. సింగరేణి సీఎండీ శ్రీధర్ ఆదేశాలతో మెడికల్ ఇన్‌వాలిడేట్, చనిపోయిన కార్మికుల అర్హత కలిగిన పిల్లలకు వీటిని అందిస్తున్నామని, ఈ నెలలో మొత్తం ఆరు మందికి కారుణ్య నియామక పత్రాలు అందించామని, శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పనిచేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఇంచార్జి ఏజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, సీనియర్ పీవో మజ్జి మురళి, ఆఫీస్ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ ఇంద్రావతి, రామాల ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మార్కెట్‌కు భారీగా ధాన్యం రాక

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ధాన్యానికి గరిష్టం రూ.1749, కనిష్టం రూ.1639 ధర పలికిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు దళారులను నమ్మకుండా మార్కెట్‌లోనే ధాన్యం అమ్ముకోవాలని ఆయన సూచించారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపికి డిపాజిట్లు రావు

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం యాదాద్రి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మధ్యాయుగం నాటి సాంస్కృతిని తెర మీద తెచ్చేందుకు మోదీ, అమిత్‌షాల ధ్వయం ప్రయత్నం చేస్తున్నారని, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థి యువత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు. పెట్టుబడి దారుల చేతిలో మోడీ, అమిత్‌షాలు కీలు బొమ్మల్లా మారారని ఆయన విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులని, వారి ఆటలు ఇక్కడ సాగవన్నారు. దేశానికి గొప్ప చైతన్యం కలిగించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగింది ఈ గడ్డ మీదనే అని ఆయన గుర్తుచేశారు. రైతాంగమే ఆయుధాలు చేతబుని చేసిన పోరాటం అని బిజెపి దుర్మార్గాలకు పులిస్టాప్ పెట్టకపోతే అటువంటి పోరాటం పునరావృత్తం అవుతుందని మంత్రి జగదీష్‌రెడ్డి హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో బిజెపీ పార్టీకి డిపాజిట్లు గల్లంతవుతాయని, ఉన్న మూడు సీట్లు కూడా కనుమరుగవుతాయని మంత్రి జోష్యం చెప్పారు. ఆ పార్టీని తెలంగాణ ప్రజలు దొంగల పార్టీగా, జూటా పార్టీగా గుర్తించారని, ఈ నేపథ్యంలో ఆ పార్టీకి ప్రజల్లో స్థానం లేదని అన్నారు. తెలంగాణ గడ్డపై బిజెపీ పప్పులు ఉడకవని, ఇక్కడ ప్రజలు ఎంతో తెలివైనవారని అన్నారు. బిజెపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశం 30 ఏళ్ళు వెనక్కి పోయిందని, ప్రపంచం ముందు దేశం పరువు తీశారని అన్నారు. దేశంలో 35 శాతం మంది ప్రజలు తినడానికి తిండి లేకుండా ఉన్నారని, దీనికి ప్రధానమంత్రి సిగ్గుపడాలని, దేశాన్ని నడుపుతున్నది మోదీ, అమిత్‌షాలు కాదని, ఒకరిద్దరు పెట్టుబడిదారులు మాత్రమే అని అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలపై సత్వర చర్యలు చేపట్టాలి

సూర్యాపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

ప్రజావాణిలో అర్జీదారులు అందించిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకటరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యస్. మోహన్‌రావుతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల వలన కల్లాల్లో ఉన్న ధాన్యం అలాగే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో వేగంగా సంబందిత శాఖల ద్వారా పంట నష్టం అంచనా వేసి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీదేవి, జిల్లా అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూలీలైన్‌లో కంటి వెలుగు శిబిరం

**- ప్రారంభించిన కౌన్సిలర్ బీమా శ్రీవల్లి శ్రీధర్**

కొత్తగూడెం మున్సిపల్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు కూలీలైన్‌లో సోమవారం నుంచి ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి - శ్రీధర్‌ల ఆధ్వర్యంలో అందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం ప్రతీ ఒక్కరికీ కంటి చూపు సరిగా ఉండాలని, ఎవరూ కూడా కంటి సమస్యతో బాధపడవద్దనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, వార్డు ప్రజలందరూ తప్పనిసరిగా వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కూలీలైన్‌లోని నేహ ఫంక్షన్ హాల్‌లో అందరికీ అనువుగా ఉండేలా ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, కంటి సమస్య ఉన్న వారిని గుర్తించి కళ్లజోళ్లు అందిస్తున్నారని, సమస్య మరీ తీవ్రంగా ఉన్న వారికి సర్జరీలకు రిఫర్ చేస్తున్నారన్నారు.

# కోదాడలో నూతన కోర్టు భవనానికి త్వరలోనే శంఖుస్థాపన

*కోదాడ రూరల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

కోదాడలో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు వచ్చాయని, త్వరలోనే శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తెలిపారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన భవన నమూనాను ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడలో న్యాయమూర్తుల, సిబ్బంది నివాసాల కోసం గతంలోనే మూడెకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. నూతనంగా నాలుగు కోర్టుల నిర్వహణకు అనువుగా ఉండేలా భవన నిర్మాణాలు చేసేందుకు రూ. 25 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రెండు కోర్టులకు అదనంగా సబ్ కోర్టు, అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కోదాడ ప్రాంతంలో కోర్టుల అభివృద్ధికి అవసరమైన సహకారం ఎల్లవేళలా అందిస్తానని ఆయన న్యాయవాదులకు హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున రావు మాట్లాడుతూ కోదాడలో నూతన భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి సహకరించిన సీఎం కెసిఆర్, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఇందుకు ఎంతో కృషి చేసిన ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని హంగులతో కూడిన భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, జాయింట్ సెక్రటరీ సీతారామరాజు, కార్యవర్గ సభ్యులు శ్రీధర్, చలం, సీనియర్ న్యాయవాదులు వేజెళ్ల రంగారావు, గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, బండారు రమేష్, దావీదు, బండి వీరభద్రరావు, మంద వెంకటేశ్వర్లు, కంచర్ల శరత్‌కుమార్, నాగుల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.




# అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

*మునగాల, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

మండలంలోని వివిధ గ్రామాల్లో కురిసిన అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకెపి సెంటర్లను మండల రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం కురిసిన అకాల వర్షానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల్లో రైతులు పోసిన ధాన్యం రాశులు తడిచాయన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, తడిచిన ఐకెపి సెంటర్లలోకి లారీలు రావడానికి చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు లోడ్‌లు తోలుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఈదురుగాలులకు మామిడి, నిమ్మతోటలు దెబ్బతిన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మామిడి, నిమ్మ తోటల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, చందా చంద్రయ్య, ఎస్‌కె సైదా, బచ్చలకూర స్వరాజ్యం, గోపిరెడ్డి వెంకటరెడ్డి, రామ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాములమ్మ, లింగయ్య, వెంకటేశ్వర్లు, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

*అనంతగిరి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*



నేడు కోదాడ పట్టణంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలన్నారు. మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్లీనరీ సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాగి యాకోబు, ఎంపిపి చందూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు చిలకమూడి విశ్వేశ్వరరావు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, వెంపటి వెంకటేశ్వరరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మాల వెంకటప్పయ్య, మారేపల్లి చార్లెస్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

*అనంతగిరి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*




నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి అయినప్పటికీ ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోవడాన్ని నిరసిస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా సోమవారం కార్యదర్శులు పోస్టుకార్డులను సీఎం కెసిఆర్‌కు పంపించి తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, అక్షయ్‌తేజ, శ్రీనివాస్, వెంకటేష్, అజ్మత్‌అలీ, సతీష్, గోపి, శ్రీకాంత్, రజిత, గురులక్ష్మి, వీరప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి

*నడిగూడెం, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

అకాల వర్షాలతో వరి ధాన్యం తడిచి రైతులు నష్టపోయినందున పరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలకు తడిచిన ధాన్యపు రాశులను సోమవారం ఆయన పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈదురుగాలులకు మామిడి, నిమ్మ తోటలు దెబ్బతిన్నాయన్నారు. మామిడి, నిమ్మకాయలు నేలరాలడంతో రైతులు నష్టపోయారన్నారు. ఐకెపి కేంద్రాల్లో ధాన్యం తడిచిందన్నారు. గన్నీ బ్యాగుల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల సమావేశం

*నడిగూడెం, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి పలు సూచనలిచ్చారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. మన ఊరు - మన బడి కింద ఎన్నో సౌకర్యాలు కలుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శౌరి, మోతీలాల్, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే వారోత్సవాలను విజయవంతం చేయాలి

*నడిగూడెం, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను విజయవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్ల ఒకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాజమాన్యాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టి ఎంతో మంది కార్మికులు ప్రాణాలను కోల్పోయి సమస్యలను సాధించుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 12 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు పోరు సాగించాలన్నారు. లేబర్ కోడ్ రద్దు అయ్యేంత వరకు ఉద్యమించాలన్నారు. మే 1 నుండి 7 వరకు వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కొరట్ల శ్రీనివాస్, తిరపయ్య, వెంకన్న, సంజీవరావు, పిచ్చయ్య, గోపాల్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

*మునగాల, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం కురిసిన వడగళ్ల వానతో ఐకెపి కేంద్రాల్లో ధాన్యం పూర్తిగా తడిచిపోయింది. ఈ సందర్భంగా గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరికెల రమేష్ మాట్లాడుతూ ఐకెపి కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యంకు ప్రభుత్వమే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యుద్ఘాతంతో మూడు గేదెలు, దూడ మృతి

*అనంతగిరి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని వసంతాపురం గ్రామపంచాయితీ పరిధిలోని తెల్లబండ తండాలో విద్యుద్ఘాతంతో మూడు గేదెలు, ఒక దూడ మృతి చెందాయి. గ్రామానికి చెందిన దారావత్ కొక్యకు చెందిన రెండే గేదెలు, ఒక దూడ, భూక్యా రాముకు చెందిన ఒక గేదె మృతి చెందాయి. మృతి చెందిన గేదెలు, దూడ విలువ సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. దీంతో బాధితులు బోరున విలపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం సంభవించిందని, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పరిహారం అందించాలని కోరారు.

# నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని తొగర్రాయి, యర్రవరం, కాపుగల్లు గ్రామాల్లో ఈదురుగాలులకు, వర్షాలకు నేరాలిన మామిడి కాయలు, తడిసిన వరి ధాన్యాన్ని సోమవారం టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. అధికారుల నిర్లక్ష్యంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోయి అకాల వర్షానికి తడిచిపోయాయన్నారు. ఆయన వెంట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, ఇర్ల సీతారాంరెడ్డి, లిక్కి వెంకటయ్య, మధు, సులోచనరావు, కాసాని రామారావు, ముత్తవరపు వీరయ్య, మంకెన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భీకర ఈదురు గాలులు, వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం జరిగిన మండలస్థాయి సిపిఎంశాఖ, రైతుసంఘం శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి, జిల్లా సభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతు భీకరంగా వచ్చిన ఈదురు గాలులు, భారీ వర్షం వలన అంతటా భీభత్సంగా భారీ నష్టం జరిగిందని, అన్ని గ్రామాలలో ధాన్యం కుప్పలు, రాసులు వేలాదిగా ఉన్నాయని, భారీ వర్షం వలన కుప్పలు పోసిన వరిధాన్యంకు తీవ్రనష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులందరినీ పూర్తిస్థాయిలో ఆదుకోవాలని ప్రభుత్వాని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు ఏప్రిల్ 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా స్వయంభు శివలింగమునకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, అన్నప్రసాదవితరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్న బిజెపి ప్రభుత్వం

**- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు**

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదమత సామరస్యాన్ని కాలరాస్తుందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు విమర్శించారు. ఆయన సోమవారం నేరేడుచర్లలోని అరిబండిభవన్‌లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో డార్విన్ పరిణామ సిద్ధాంతం, చాప్టర్ సిబిఎస్ఈ సిలబస్ తొలగింపు నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల కాలంలో కవులు, రచయితలు, మేధావులు, లౌకికవాదులు, జర్నలిస్ట్‌లపై, దళితులు, క్రిస్టియన్స్, మైనార్టీలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిఐటియు జిల్లానాయకులు కందగట్ల అనంతప్రకాశ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఊటూర్కి సైదులు, బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్, బోరేపల్లి వెంకటేశ్వర్లు, చిలకరాజు శ్రీను, నీలా రామ్మూర్తి, ఎడ్ల సైదులు, కత్తి శ్రీనివాసరెడ్డి, సట్టు వెంకన్న, కర్రి సతీష్‌రెడ్డి, తక్కెళ్ళ నాగార్జున, ఎడవెల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల లయన్స్‌క్లబ్‌కు అవార్డు

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్స్‌క్లబ్‌కు 2022-23 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ అవార్డ్‌ను గెలుచుకోగా హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ మల్టిపుల్ కౌన్సిల్ సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, ఎస్‌జెఫ్ కట్ట శ్రీనివాసరెడ్డిలు, ఏరియా లీడర్ జగిని భీమయ్య చేతులమీదుగా అందుకున్నట్లు లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు సోమవారం తెలిపారు. నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ అవార్డ్ అందుకోవడం పట్ల డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌లు వెంకట శివప్రసాద్, యారాల ప్రభాకర్‌రెడ్డిలు రానున్న రోజుల్లో సేవారంగంలో నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ జిల్లాలో అగ్రగామిగా నిలవాలని అభినందనలు తెలిపారు.

# నేటి నుండి శుభవార్త చర్చి తిరునాళ్లు

**- తిరునాళ్లకు ముస్తాబైన శుభవార్త చర్చి**

**- తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో తరలిరానున్న క్రైస్తవ భక్తులు**

మఠంపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త



తెలంగాణలో రెండవ అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన మఠంపల్లి శుభవార్త చర్చి తిరునాళ్లకు ముస్తాబైంది. ప్రతిఏటా ఏప్రిల్ 25వ తేదీన ఈ పండుగను క్రైస్తవ భక్తులు భక్తి శ్రద్ధలతో ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగకు తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు, విచారణ గురువులు, మఠకన్యలు హాజరై చర్చిలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని పండుగను కన్నుల పండువగా జరుపుకుంటారు. మూడు రోజులపాటు జరిగే ఈ తిరునాళ్ల సందర్భంగా చర్చి పరిసర ప్రాంతాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఎంతో అందంగా అలంకరించారు. చర్చి కమిటి సభ్యులు రానున్న వేలాదిమంది క్రైస్తవ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. 25వ తేదీ మంగళవారం చర్చిలో దివ్యబలిపూజ కార్యక్రమం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి బిషప్ హాజరవుతారని కమిటి సభ్యులు తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా మహిళల కోలాట పోటీలు, గొర్రె పొట్టేళ్ల బలప్రదర్శన పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయని, గెలుపొందిన వారికి సుమారు రూ.3 లక్షల బహుమతులు అందజేయనున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. చర్చి ఫాదర్ మార్టిన్ పసల మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన శుభవార్త చర్చి వార్షిక మేరీమాత తిరునాళ్లు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ఎంతో కన్నుల పండువగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, తెలుగు రాష్ట్రాల నుండి పూజా కార్యక్రమాలలో పాల్గొనేందుకు వేల సంఖ్యలో భక్తులు వస్తారని ఆయన అన్నారు. దివ్యబలిపూజ కార్యక్రమాలలో క్రైస్తవ భక్తులు పాల్గొని మేరీమాత ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

# దేవాలయాల భూముల కౌలును చెల్లించాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 24 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి, శ్రీసిద్ధిలింగేశ్వరస్వామి, ఆంజనేయ స్వామి, రంగస్వామి ఆలయాల ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారిగా మేళ్ళచెరువు కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఈవో కొండారెడ్డి మాటాడుతూ రేవూరులోగల దేవాలయాల భూములకు రైతులు చెల్లించవలసిన మూడు సంవత్సరాల కౌలు రూపాయలను వెంటనే చెల్లించాలని కోరారు. దేవాలయాల భూములను, ఆస్తులను నూరుశాతం కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆలయ భూములను ఆక్రమించిన వారిపై, అన్యాక్రాంతం చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు. దేవుని ఆస్తులను, దేవుని సొమ్ములను స్వాహా చేసిన వ్యక్తులకు భగవంతుడు సరైన రీతిలో బుద్ధి చెపుతాడన్నారు. తదుపరి ఇట్టి దేవాలయాలలో నిర్వహించిన అభిషేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్, సహాయ కమీషనర్ ఆదేశాల మేరకు మేళ్ళచెరువు శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా రేవూరులోగల దేవాలయాల ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలను నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయాల అర్చకులు, ప్రజాప్రతినిధులు, ఆలయాల అభివృద్ధి కమిటీల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన చెరువును సర్వే చేయాలని వినతి

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని సర్వేనెం.946లో నర్సయ్యగూడెంలో ఆక్రమణకు గురైన కుంట శిఖమును సర్వేచేయించి హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని నేరేడుచర్ల మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసిల్దార్ వి.సరితకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యపారిశ్రామిక సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య మాట్లాడుతూ నర్సయ్యగూడెంలోని కుంట శిఖమును, చుట్టుపక్కల భూములు గల వారు ఇష్టానుసారంగా జెసిబిలో తవ్వి అక్రమంగా ఆక్రమించుకొని వారికి అనుకూలంగా కలుపుకున్నారని, ప్రభుత్వ సర్వేయర్‌చే సర్వే జరిపించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి కుంట శిఖమును ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించాలని, ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు నందిపాటి నర్సింహ, కార్యదర్శి కాసాని సైదులు, డైరెక్టర్లు, ఇంజమూరి సైదులు, చారుగుండ్ల శ్రీనివాస్, వడ్డగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మే 1న జరిగే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎన్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్‌లో ఐఎన్‌టియుసి,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మాజీ టిపిసిసిఅధ్యక్షులు నల్గొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఉత్తమ్‌పద్మావతి పాల్గొంటున్నారని, కావున ఐఎన్‌టియుసి అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మేడేను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియుసి నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్‌కుమార్, దొంగరి వెంకటేశ్వర్లు, గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, బెల్లంకొండ గురవయ్య, కుక్కడపు మహేష్, చింతకాయల రాము,రామ్మూర్తి, కరుణాకర్‌రెడ్డి, రామరాజు, రాము, సైదానాయక్, జానయ్య, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

*శాలిగౌరారం 24 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు అన్నారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లీల భారం తగ్గిందని ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడోద్దనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. మండలంలో 63 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రణీల, మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్విని, పిఏసిఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ రేఖ లక్ష్మయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న, చిర్రబోయిన శ్రీనివాస్, రాపాక సరిత రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం

*శాలిగౌరారం 24 ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి అనంతరం పార్టీ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వంను ఏర్పాటు చేయుటకు బూతుల వారిగా కమిటీలు వేసి ముఖ్యమైన ఓటర్లను గుర్తిస్తామని చెప్పారు. పార్టీని బలోపేతం చేసేందుకు పార్లమెంటరీ నియోజకవర్గ వారిగా భూ శక్తి అభియాన్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మాన్‌కి బాత్ వచ్చే ఆదివారంతో 100 ఎపిసోడ్‌లు పూర్తి అవుతుందని అన్నారు. రాష్ట్రలంఓ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను కప్పి పుచ్చుకోవడానికి బిజెపి నేతలపై అక్రమ కేసులు పెట్టి దుర్మార్గపు చర్యలకు పూనుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం, అర్వపల్లి, తిరుమలగిరి మండలాల బిజెపి అధ్యక్షులు జమ్ము రమేష్, పగిల్ల శంకర్, బంగారు రాజు, యానాల ఇంద్రసేనారెడ్డి, కిష్టయ్య, తోట యాదగిరి, తుల వెంకటశ్వర్లు, బోడ రాజు, ఐతగోని గణేష్, చిప్పలపల్లి అంజయ్య, రాచమల్ల శ్రీనివాస్, వినోద్, ఎస్.కె.సయ్యద్, నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టు కార్డు ఉద్యమం

*శాలిగౌరారం 24 ప్రభాతవార్త*



నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని నిరసనగా పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నోటిఫికేషన్ ప్రకారం మూడు సంవత్సరాలు పూర్తి చేసిన అసెంబ్లీ సాక్షిగా మరో సంవత్సరం పెంచిన మేము మాట్లాడకుండా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ చేసి మా సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకొని మా కుటుంబాలలో వెలుగు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శిల అధ్యక్షుడు చెట్టిపల్లి అశోక్, ప్రధాన కార్యదర్శి నరేందర్, గౌరవాధ్యక్షులు ఎస్.కె.చారి, ఉపాధ్యక్షురాలు రేణుక, కోశాధికారి ఎస్.కె.సయ్యద్, జాను తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కొలను సునీత వెంకటేష్ గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్ అన్నారు. మండలం లోని నేరడ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని వారు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్ల నిండి కంటి సమస్యలు ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించ ుకోవాలని సూచించారు. పరీక్షల అనంతరం అవసరమైన కళ్ల జోళ్లు, మందులు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. వైస్ ఎంపిపి మర్ల అలివేలు రాంరెడ్డి, సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింహ, వైద్యాధికారి కిరణ్‌కుమార్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సన్యాసిరావు, ప్రజాప్రతినిధి, నాయకులు, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడితో ప్రభుత్వ విద్య బలోపేతం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు - మన బడి కార్యక్రమంతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా రూ. 26 లక్షలతో చేపట్టిన పనులను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి నోచుకోలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వమే అనేక గురుకుల, ఆదర్శ పాఠశాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తూ విద్యను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్ ఆరూరి లాలమ్మ స్వామి, ఉపసర్పంచ్ సప్పిడి విజయలక్ష్మారెడ్డి, ఎంపీడీవో లాజర్, ఎంపీవో కూకుట్ల నర్సింహ, ఎస్ఎంసి చైర్మన్ మోకిడి రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, హెచ్ఎం ఉదయ, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గుండె రమేష్, నాయకులు బోయపల్లి శ్రీనివాస్, ముద్దసాని వెంకటరమణారెడ్డి, సిందె ఆంజనేయులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, నిత్యం ప్రజల మధ్య ఉండే ఈటెల రాజేందర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుండెబోయిన నర్సింహ, మోర రామరాజు, మోర సురేష్, మోర నరేష్, పిట్టల కోటి, యాట వేణు, బిజెపి బూత్ అధ్యక్షులు తెల్సూరి నర్సింహ, మోర ధనుంజయ్, నాయకులు మర్రి హరీష్, కాటం సందీప్, పున్న విష్ణు, మర్రి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెలిమినేడు గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి, మండల కార్యదర్శి ఆరూరి శ్రీనులు పార్టీ నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయసాధనకు కృషజ చేయాలన్నారు. నివాళులర్పించిన వారిలో మండల కమిటీ సభ్యులు నెల్లికంటి నర్సింహ, ఆరూరి శంభయ్య, పంది నరేష్, మామిడి రాములు, సుర్కంటి బుచ్చిరెడ్డి, రాంరెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, లింగస్వామి, ముత్యాలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



మండలంలోని వెలిమినేడు గ్రామంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం గ్రాడ్యుయేషన్ డేను ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

*చిట్యాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాటాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రొబేషన్ పీరియడ్ నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వెంటనే తమను రెగ్యులరైజ్ చేయాలని, నాలుగేళ్ల కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రొబేషన్ కాలం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా సీఎం కెసిఆర్ ట్రైనింగ్ కాలాన్ని ఒక సంవత్సరం పాటు పెంచుతూ జీవో 26 ద్వారా నాలుగు సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. ఈ నెల 11తో పెంచిన ప్రొబేషన్ పీరియడ్ కూడా పూర్తి అయిన సందర్భంగా తమ సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ వారు పోస్టు కార్డులను సీఎంకు పంపారు. తమను రెగ్యులరైజ్ చేసి నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండలంలోని పలువురు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 26న జిల్లాకు జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలి రాక

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహెజాది ఈనెల 26న నల్గొండ జిల్లాకు రానున్నారు. ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ప్రధానమంత్రి నూతన 15 సూత్రాల కార్యక్రమం, మైనార్టీల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించ నున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జైన్, పార్శి, సిఖ్, బౌద్ధ, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ ప్రముఖ ఆధ్యాత్మిక నాయకులతో అర్‌ఖీబి అతిథిగృహంలో సమావేశం నిర్వహిస్తారు. జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహెజాది ఈనెల 26న నిర్వహించనున్న సమీక్ష సమావేశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ టి. వినయ్‌క్రిష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తాతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లతో పూర్వ సమీక్ష సమావేశం నిర్వహించారు. మైనార్టీలకు అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి ఆయా శాఖలు పూర్తి వివరాలతో నోట్స్ గణాంకాల తో సహా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారికి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి గోశిక బాలకృష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అవినీతిని అరికట్టాలి

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

ధాన్యం కొనుగోళ్లలో టార్పాలిను కవర్లను ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో అకాల వర్షం కురవడం మూలంగా రైతుల ధాన్యం తడిచి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తరుగు పేరుతో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబాక నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని రాక్‌హిల్స్ కంచనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా కళ్లాల వద్ద రైతులు పడుతున్న బాధలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 80 శాతం రబీలో వరికోతలు ముగిశాయని, పంటను కొనుగోలు కేంద్రాల్లో పోశారని నేటికీ కొన్ని కేంద్రాల్లో



కొనుగోళ్లు ప్రారంభం కాలేదన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడుస్తుందని వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామనే మాటలు ప్రకటనలకే పరిమిత మయ్యాయని ఆరోపించారు. మిల్లర్లు తరుగు పేరుతో క్వింటాకు 5-10 కిలోలు తీసుకుంటుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసిన వెంటనే ట్రాక్ షీట్ ఇవ్వాలని, దాని ప్రకారమే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జిల్లేపల్లి పరమేష్, పట్టణ అధ్యక్షుడు అల్లి సుభాష్ యాదవ్, నాయకులు సుంకిరెడ్డి వెంకటరెడ్డి, పిన్నపురెడ్డి జానిరెడ్డి, పాశం సంజీవరెడ్డి, కోమటిరెడ్డి అంజిరెడ్డి, సర్పంచ్ నరసింహ, సైదులు, పుట్ట చంద్, దుప్పలపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వరస్వామి ఆలయంలో చోరీ

*మర్రిగూడ, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

మర్రిగూడ మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠ మహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శివలింగమును దొంగిలించారు. సోమవారం గౌడ కులస్తులు పూజలు నిర్వహించడానికి ఆలయంలోనికి వెళ్లగా సురమాంబ, కంఠ మహేశ్వరస్వామి విగ్రహాల ముందు శివలింగం అదృశ్యం కావడం కనిపించింది. వెంటనే విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. గౌడ కులస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె. రంగారెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గౌడ కులస్తుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గత రెండు రోజులుగా అమావాస్య, సూర్యగ్రహణం,



ఆదివారం కావడంతో బాబాలకు, మంత్రగాళ్లకు అనుకూల కాలమానం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. గత 15 సంవత్సరాలు పైబడి పూజలు నిర్వహిస్తున్నందున శివలింగం మహత్యం ఉంటుందని పలువురు తెలిపారు. వెలకట్టలేని మహత్యం ఉన్న శివలింగం గ్రామంలో జరిగే నూతన కార్యక్రమాలకు మంత్రగాళ్లు ఇలాంటి దుస్సాహసాలకు ప్రోత్సహించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే చోరీ జరిగిన సమయంలో శివలింగంను పెకిలించి విగ్రహాల ముందు రూ. 1554 ఉంచారు. దేవాలయంలోకి సరఫరా అవుతున్న కరెంట్ వైర్లను సైతం చోరీ చేశారు. కరెంట్ వైర్లను తస్కరించడంతో కరెంట్ సిబ్బందికి సాధ్యమవుతుందని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈకి కూడా ఫిర్యాదు చేశారు. ఏది ఏమైనా నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ఉన్న శివాలయంలో ఇలాంటి దొంగతనాలు జరగడం పోలీసులకు సవాలుగా మారిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# పార్టీ ప్రతినిధుల సభను విజయవంతం చేయాలి

*కనగల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

నేడు జిల్లా కేంద్రంలోని లక్ష్మీగార్డెన్స్‌లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ ప్లీనరీని విజయవంతం చేయాలని దోరేపల్లి సర్పంచ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు అయితగోని యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గ్రామాల్లో పార్టీ జెండా దిమ్మెల వద్ద పతాకాలను ఆవిష్కరించాలన్నారు. అనంతరం ఒక్కొక్క గ్రామం నుండి 30 మందికి తగ్గకుండా ప్రజాప్రతినిధులు, పార్టీ బాధ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*



పట్టణంలోని ఆర్జాలబావిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు విక్రయించిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీ నిర్వహించి బిల్లులు వెంటనే సమర్పించాలని, చెల్లింపులు త్వరితగతిన చేయాలని సూచించారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి నాగేశ్వరరావు ఉన్నారు.

# ఘనంగా డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య జన్మదిన వేడుకలు

*నిడమనూరు, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*



డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చేత కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం రవి, దేవస్థాన కమిటీ చైర్మన్ వెంకటరమణ, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి లక్కమల మధు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చేకూరి సూరయ్య, సింగం రామలింగయ్య, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమా వెంకటరాములు, పగిళ్ల శివ, ఉన్నం ఈశ్వర్, శ్రీనివాసరావు, శ్రీనుబాబు, కళావతి, శ్రీధర్, విజయభాస్కర్, ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టు కార్డులతో నిరసన తెలిపిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

*కోదాడ టౌన్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*



నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి అయినప్పటికీ ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోవడాన్ని నిరసిస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా సోమవారం కార్యదర్శులు పోస్టుకార్డులను సీఎం కెసిఆర్‌కు పంపించి తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవించుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు పోస్టుకార్డులతో నిరసన తెలిపారు. పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు వెంకట నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా అదనంగా ఒక సంవత్సర కాలం ప్రొబేషన్ పీరియడ్ పూర్తి చేశామని, రాష్ట్రానికి అనేక అవార్డులు సాధించి పెట్టడంలో ఎనలేని కృషి చేశామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వీలైనంత త్వరగా తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ప్రభాకర్, వీరబాబు, బాలరాజు, ఉపేందర్, అభి, నాగలక్ష్మి, స్వాతి, కవిత, జీవిత, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

*కోదాడ టౌన్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*



స్థానిక పెరిక భవన్‌లో ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీ కంచి కామకోటి పుష్పగిరి శారదా పీఠాల ధర్మాధికారి, త్రిశక్తి శాంభవి పీఠాధిపతి విష్ణుభొట్ల హరిప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని మాట్లాడారు. ఆదిశంకరాచార్య జయంతి కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయమని, అంతే కాకుండా దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేయడం మంచి కార్యక్రమమన్నారు. పేద బ్రాహ్మణులకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఎంపిపి చింత కవితరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి సత్యబాబు, అల్తాఫ్ హుస్సేన్, ఈదుల కృష్ణయ్య, నయీం, పంది తిరపయ్య, వార్డు కౌన్సిలర్ మదార్, వెంపటి మధు, బొలిశెట్టి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులపై బలప్రయోగం చేస్తున్న ప్రభుత్వం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*



తెలంగాణలోని 23 వేల మంది ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయోగం చేస్తుందని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ కొండ భీమయ్యగౌడ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ నివాసంలో విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు సంఘీభావంగా బిఎస్పీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భీమయ్యగౌడ్ మాట్లాడుతూ మూడు రోజులుగా పోలీసుల చేత అరెస్టు చేయిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారు. ఒప్పంద కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా మార్చి వదిలేశారన్నారు. వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. విద్యుత్ సంస్థల్లో పోల్ ఎక్కుతూ సబ్‌స్టేషన్లు మేనేజ్ చేస్తూ అనేక పనులు చేస్తున్న ఆర్టిజన్లను బానిసలుగా చేస్తున్నారన్నారు. నేటికీ 1948 నాటి రూల్స్ అనుసరించడాన్ని నిరసిస్తూ సమ్మెకు పిలుపునిస్తే అక్రమంగా అరెస్టు చేస్తున్నారన్నారు. ఆర్టిజన్ల సమ్మెకు బిఎస్పీ మద్దతు ఉంటుందని తెలిపారు. సమ్మె చేసిన వారిని అరెస్టు చేయవద్దని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్, కంభంపాటి శ్రవణ్‌కుమార్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)*

ప్రతి విద్యార్థి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు మంథ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్‌పి ఉన్నత పాఠశాల చివరి రోజు కావడంతో ఇటీవల నిర్వహించిన వార్షిక పరీక్షల ఫలితాలతో కూడిన మార్కుల మెమోలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు తమకు ఆసక్తిగల రంగాల్లో శిక్షణ తీసుకోవాలని సూచించారు. పైతరగతికి సంబంధించిన పాఠ్యపుస్తకాలలో అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ చదువునే భవిష్యత్‌కు పునాది అని చదువును ఇష్టంతో చదివి అందులో రాణించి తమ భవిష్యత్ బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు, కొర్ర లోక్యానాయక్, సముద్రాల శ్రీనివాస్, కె.వెంకటేశ్వర్లు, కళమ్మ, జనార్దన్ రెడ్డి, శ్రీపతిరావు, సూర్య, ఉమామహేశ్వరి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**...రమేష్ నాయక్**

*దేవరకొండ,24ఏప్రిల్,ప్రభాతవార్త:*




గ్రామ సంఘాలలో పనిచేసే ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు రమావత్ రమేష్ నాయక్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో మండల సమాఖ్య కార్యాలయం ముందు వివోఏలు చేపట్టిన సమ్మె 8వ రోజుకు చేరింది. ఆయన ఈ సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ కనీస వేతనం గుర్తింపు లేకుండా సేవలు అందిస్తున్న వివోఏలపై ప్రభుత్వం కక్ష సాధింపు సరికాదన్నారు. వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి , కనీస వేతనం 26వేలు ఇవ్వాలని,సెర్ప్‌నుండి ఐడికార్డులు ఇవ్వాలని , ఆరోగ్యభీమా, అర్హత కలిగినవారికి సిసిలుగా ప్రమోషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఎస్పీ తరుపున సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో మహిళా కన్వీనర్ కొండ లలిత, పట్టణ అధ్యక్షులు అట్టికేశ్వరం దయాకర్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇమ్రాన్, శ్రీరామ దాసు, తరుణ్‌చారి, మంగు నాయక్, దత్తు నాయక్, వివోఏలు కలగోని నగేష్, ముదిగొండ రామదాస్, చెన్నయ్య, జంగమ్మ, దశరథ, స్వప్న, రామస్వామి, వెంకటయ్య, కొండలమ్మ, నిరంజన్‌రెడ్డి, సుశీల పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించాలి

*చండూరు,24ఏప్రిల్,ప్రభాతవార్త:*



మే 1వ తేది ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో వాడవాడలా జెండా పండుగ వాతావరణంతో కార్మిక,కర్షక కూలీలు అంతా ఐక్యతతో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. సోమవారం చండూరు మండల కమిటి సమావేశం చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాసేలా పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. మోడి రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరలు పెంచి వారి నడ్డి విరుస్తున్నదని అన్నారు. ఎర్రజెండా పేద ప్రజలకు అండగానిలబడుతుందని, అన్యాయాలకు అక్ర మాలకు ,దోపిడిలకు వ్యతిరేకంగా పోరాడుతూ ఘన చరిత్ర ఎర్రజెండాకే దక్కిందని అన్నారు. దడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, సిపిఎం మండల కమిటి సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆట వస్తువులు, అక్షరమాల చార్టుల పంపిణీ

*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని చింతకుంట్ల సర్పంచ్ యేకుల సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని చింతకుంట్ల గ్రామంలోని డిఎం కుంటలోని అంగన్‌వాడీ కేంద్రానికి, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు, అక్షరమాల చార్టులను, ఉపాధ్యాయులకు ప్రత్యేక బహుమతులను యేకుల సురేష్; అనితలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పిల్లలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భవతులు, పిల్లలు పౌష్టికాహారం లోపంలేకుండా చేసుకోవాలని సూచించారు. వేసవి సెలవుల దృష్ట్యా పిల్లలు ఎండలో తిరిగి ఎండదెబ్బకొట్టకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ సరళ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు యేకుల సామెల్, అంగన్‌వాడీ టీచర్ ఎడ్ల సంతోష, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ఆయా మనమ్మ, పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ పాదయాత్రను జయప్రదం చేయండి

....పల్లా వెంకటరెడ్డి

*చండూరు,24ఏప్రిల్,ప్రభాతవార్త:*

గత 9సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మత తత్వ బిజెపి నరేంద్రమోడి ప్రభుత్వం నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు , మునుగోడు మాజి ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవన్‌లో నిర్వహించిన ముండల కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని,కులాల మధ్య , మతాల మధ్య రాజకీయ కుట్రలు చేస్తుందని విమర్శించారు. దేశ సంపదను ఆదాని, అంబానీ చేతుల్లో పెట్టి ప్రజల పొట్టగొడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.




ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టి దేశాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కృష్ణానదిలో తెలంగాణ వాటా తేల్చకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నదని అన్నారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేసి త్రాగు, సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 29,30 తేదీలలో చండూరు మండలంలో జరిగే సిపిఐ పాదయాత్ర విజయవంతం చేయా లని శ్రేణులకు పిలుపునిచ్చారు. అదే విదంగా మే 4న చండూరు మండల కేంద్రంలో క్రాస్‌రోడ్ మండడి నర్సింహారెడ్డి స్థూపం, విగ్రహావిష్కరణ , చండూరు హైస్కూల్ గ్రౌండ్‌లో సాయంత్రం 5గంటలకు బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో కార్యవర్గ సభ్యులు బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగెల వెంకటేష్,దోటి వెంకన్న, గంట రమేష్, బండమీది వెంకన్న, ఊషయ్య, జెల్లా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**.... సిఐటియు**

*దేవరకొండ,24ఏప్రిల్,ప్రభాతవార్త:*

ప్రపంచ కార్మిక దినోత్సవాలను పురస్కరించుకుని మే 1వ తేదీనుండి 7వరకు మేడే వారోత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ అన్నారు. దేవరకొండ నియోజకవర్గ సిఐటియు ముఖ్య కార్యకర్తలు సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో సోమవారం రమావత్ సర్వన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నిర్వహించుకునే ఏకైక పోరాట దినం మేడేను కార్మికులంతా ఐక్యంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ గతం కంటే నేడు జరగబోయే మేడే ఉత్సవాలు ఒక ప్రాధాన్యతను సంతరించుకోబోతున్నాయని అన్నారు.




కేంద్రంలోని బిజెపి మోడి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని , మేడే విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని, ఇటువంటి దుర్మార్గపు చర్యలనుకార్మిక వర్గం ముక్తకంఠంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు రమావత్ జబ్బర్, బిజిలి లింగయ్య, సర్వాన్, ఎల్లయ్య, ఎం.జంగయ్య, శ్రీను, ఆర్.లచ్చిరామ్, ఎస్.సుగుణమ్మ, శ్రీను, సాయిలు, రాజు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కడగండ్లు మిగిల్చిన వడగండ్లు

**డిండిలో వందలాది ఎకరాల్లో పంటనష్టం**

**ఆందోళనలో రైతన్నలు- ఆదుకోవాలంటూ వినతి**

*డిండి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

డిండి మండల పరిధిలోని కె.గౌరారం ,ఖానాపూర్ ,టి.కె.గౌరారంలతోపాటు మండలం లోని పలు గ్రామాల్లో సోమవారం కురిసిన అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. భారీ వర్షానికి కేంద్రాల్లో పోసిన రైతులు ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. భారీవర్షానికి కొన్ని కేంద్రాల్లో పోసిన వరిధాన్యం రోడ్డునకు కొట్టుకుపోయింది. దాదాపు నెలరోజులుగా కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పోసి కొనుగోలు కోసం రైతులు నిరీక్షిస్తున్నప్పటికీ సంబంధితులు మాత్రం కొద్దిరోజులు గన్నీ బ్యాగుల కొరత అని, మరికొంత కాలం రవాణ సౌకర్యం కోసం లారీలు రావడంలేదనే కారణాలు చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తే తమకు ఇలాంటి పరిస్థితి దాపురించేది కాదని రైతులు విలపిస్తున్నారు. కె.గౌరారంలో వడగండ్ల వానతో





దాదాపు వందలాది ఎకరాల్లో పంటనష్టం జరిగింది. పలు గ్రామాల్లో ఈదురుగాలులకు మామిడి, నిమ్మ చెట్లు నెలకొరిగాయి. దీంతో ఆయా రైతులు లబోదిబోమంటున్నారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షానికి రోడ్డపాలైన పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం స్పందించి తక్షణమే కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని, అదేవిధంగా పండ్లతోటల ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి

**.....చినపాక లక్ష్మినారాయణ**

*దేవరకొండ,24ఏప్రిల్,ప్రభాతవార్త:*

ఐకెపి వివోఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని , సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రతకల్పించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండ పట్టణంలో మండల సమాఖ్య కార్యాలయం ముందు వివోఏల 8వ రోజు సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడుతూ 19సంవత్సరాలనుండి అనేక కష్టనష్టాలకోర్చి 3,900ల రూపాయల వేతనంతో పని చేస్తున్నారని అన్నారు. సెర్ప్‌నుండి ఐడికార్డులు ఇవ్వాలని , ఆరోగ్యభీమా, అర్హత కలిగినవారికి సిసిలుగా ప్రమోషన్‌లు ఇవ్వాలని



డిమాండ్ చేశారు.వివోఏల సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, రైతు సంఘం మండల నాయకులు బిజిలి లింగయ్య, వివోఏలు వెంకటయ్య, రామదాస్, నగేష్, జంగమ్మ, స్వప్న,దశరథ, నిరంజన్‌రెడ్డి, చెన్నయ్య, కొండలమ్మ, సుశీల, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల చేతుల మీదుగా వివేరా హోటల్ ప్రారంభం

**భువనగిరి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోనే హోటల్ రంగంలో పేరుగాంచిన వివేరా హోటల్ వ్యవస్థాపకుడు ఎండి సద్ది వెంకటరెడ్డి సారధ్యంలో హంగులతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై భువనగిరి పట్టణ సమీపంలో నిర్మాణమైన వివేరా హోటల్ ఐదవ బ్రాంచ్‌ను రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గుంటకల్ జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్ సునీత మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాది కిషోర్, జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, ఇతర ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు హోటల్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వారి కుటంబ సభ్యులు, హోటల్ సిబ్బంది మంగళవాయిద్యాలు,





మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జగదీశ్వర్ రెడ్డి హోటల్‌ను ప్రారంభించగా మిగతా విభాగాలను మంత్రి శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, విఫ్, కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కృషి, పట్టుదల, నమ్మకంతో, శ్రమను నమ్ముకుని చిన్న స్థాయి నుండి హోటర్ రంగంలో దిన దినాభివృద్ధి చెంది పేరుగాంచిన వివేరా హోటల్ ఐదు బ్రాంచ్‌లకు అధిపతిగా రాష్ట్ర హోటల సంఘం అధ్యక్షులు ఎదిగిన సద్ది వెంకటరెడ్డి ఎంతో అభినందన్యుడని మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించి ప్రసంగించారు. తన హోటల్ రంగంలో వందల మంది కార్మికులకు గత 30 ఏళ్లుగా ఉపాధి కల్పించి, హోటల్‌కు వచ్చే కస్టమర్లు ఆశించే విధంగా నోటికి రుచి కల్పించే విదంగా ఆహార పదార్థాలను అందించి నమ్మకాన్ని సంపాదించి వ్యాపార రంగాన్ని దిన దినాభివృద్ధి చేసకున్న సద్ది వెంకటరెడ్డి హోటల్ రంగంలోని వారికి ఆదర్శనీయుడై పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి ఆయన కుమారుడు రాఘవేందర్‌రెడ్డి మంత్రలను, ఎమ్మెల్యేలను అతిధులందరినీ శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

మనఊరు మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నోముల గ్రామంలోని ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాల, నకిరేకల్ పట్టణంలోని మండల ప్రాథమిక (బాలికల) పాఠశాల మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.50 లక్షలతో మౌలిక వసతుల బలోపేత పనుల ప్రారంబోత్సవానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు



చేసి పేద మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మన ఊరు మన బడి పథకంతో ఇంగ్లీష్ మీడియం విద్యతోపాటు మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచేన్ షెడ్లు, డైనింగ్ హాల్లు, ప్రహరీగోడలు, డిజిటల్ క్లాస్ రూమ్స్‌ల ఏర్పాటుకోసం లక్షల బడ్జెట్ను పాఠశాల విద్యా కమిటీ ఖాతాల్లో జమ చేసిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నాగేష్‌గౌడ్, ఎంఈఓ మేక నాగయ్య, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్ రెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, పోతుల గోపాల్, టిఆర్ఎస్ నాయకులు సోమా యాదగిరి, పెండెం సదానందం, ఒంటిపాక సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**కోదాడ రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీలా ్దర్ కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ చిరవతో నియోజకవర్గంలోని పిఎసిఎస్ చైర్మన్‌లతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు వస్తున్నందున టార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచుకుని రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. కాంటాలు వేసి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. రైతులెవరూ ఆందోళన చెందకుండా ప్రభుత్వం పూర్తిగా ధాన్యం కొనుగోలు చేస్తుందని, చైర్మన్‌లు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎదురవుతున్న సవాళ్లు, చైర్మన్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్లు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా జాయింట్ కలెక్టర్



సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, డీసీవో శ్రీధర్, సివిల్ సప్లయ్ డిఎం రాంపతి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిర, పిఎసిఎస్ చైర్మన్లు ఆవుల రామారావు, నంబూరి సూర్యం, ముత్తవరపు రమేష్, మల్లెల పుల్లయ్య, పుట్టా రమేష్, కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పని శ్రీధర్‌రెడ్డి, గింజుపల్లి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజుకు చేరిన వివోఎల దీక్షలు

**నకిరేకల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ఐకేపి వివోఏల సమ్మె 8వరోజు కొనసాగుతుంది. సోమవారం నకిరేకల్ మండలంలో వివోఎలు ఒంటికాలుపై నిలబడి నిరసన చేశారు. ఈసందర్భంగా మండల వివోఏ గౌరవ అధ్యక్షులు గొర్ల యాదగిరి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని, గ్రామాలలో గ్రామ సంఘానికి వెట్టి చాకిరి చేసే మాకు కనీస వేతనం రూ.26వేల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్యభీమా పది లక్షల రూపాయల సౌకర్యం కల్పించాలని డిమాండ చేశారు. ఇట్టి దీక్షకి సిఐటియు మండల అధ్యక్షులు వంటేపాక వెంకటేశ్వర్లు హాజరై మద్దతు తెలిపారు. ఈకార్యక్రమములో వివోఎల మండల అధ్యక్షురాలు జిల్లా లలిత, కార్యదర్శి శ్రీలత, ఓ.నిర్మల, అరుణ, రాములమ్మ, రేణుక పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సి ంహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్జీలను తక్షణమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**



ప్రజావాణి ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను తెలుపుతూ అందించిన అర్జీలు స్వీకరించారు. ప్రజలనుండి అందిన అర్జీలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతీలాల్, వివిధశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యం

## లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చిలుకూరి రామకృష్ణ

**కట్టంగూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



లయన్స్‌క్లబ్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌కు ఐరన్ బీరువాను ఉచితంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అక్కనపల్లి విద్యాసాగర్, జోనల్ సెక్రెటరీ అశోక్‌రెడ్డి, సభ్యులు నిమ్మల పిచ్చయ్యగౌడ్, మొగుళ్లపల్లి భాస్కర్ తదితరులు హాజ రయ్యారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిలుకూరి రామకృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే నేడు పాఠశాలకు ఈ సహాయాన్ని అందజేశామని రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా పాఠశాలకు బీరువాను అందించినందుకు హెచ్‌ఎం ఆర్.జ్యోతి లయన్స్‌క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్ని శ్రీనివాస్, లోహిత్, గఫూర్, విజయ్‌కుమార్, సునీత, రాజేందర్, సునంద, మేరి సుజాత, పద్మజ, పద్మావతి, బి.నీరజ, సిఆర్‌పిలు పోలగోని రవికుమాం గౌడ్, పి.లింగయ్య పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు పెరిగాయి

## -నూతన విద్యావిధానంతో బాలికలకు విద్యదూరం

## -ఉత్సాహపూరితంగా ప్రారంభమైన విద్యా రాష్ట్ర కమిటీ సమావేశాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

విద్యా తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో ఈ నెల 24, 25వ తేదీలలో జరుగుతున్నాయి. ఈ మేరకు సోమవారం జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి ప్రారంభోపన్యాసం చేశారు. ప్రస్తుత దేశ విదేశాలలో మహిళలకు అనేక ప్రమాదకర పరిస్థితులు నేర్పబడుతున్నాయని మహిళలు సమాన హక్కులు, అవకాశాలు లేక సతమతమవుతుండగా మరోవైపు మతోన్మా శక్తులు మహిళల హక్కులను నీరు గారుస్తున్నారని తెలిపారు. మన దేశంలో ప్రస్తుతం కార్పొరేట్ మతోన్మాద శక్తుల కలయికతో ప్రజలు, మహిళలు జీవితాలు అతలాకుతలమవుతున్నాయని, అధాని, అంబానీలు ప్రపంచ కుబేరులవుతుండగా పేద ప్రజల జీవితాలు మరింత దుర్భరమవుతున్నాయని తెలిపారు. కనీస వేతనాలు లేక మహిళలు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. మోడీ హయంలోని బీజేపీ ప్రభుత్వంలో మహిళల హక్కులను కాలరాసే మనుధర్మ శాస్త్రాన్ని పాఠ్య పుస్తకాలలో చేర్చుతున్నారని నూతన విద్యావిధానం పేరుతో ప్రభుత్వ బడులను మూసేస్తుండడంతో బాలికలు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై దాడులు, అత్యాచారాలు, హింసలు పెరిగాయని, కనుక మోడీ వ్యతిరేక ప్రచార క్యాంపెయిన్‌ను విద్యా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చేపడుతోందని, ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ మహిళలను పెద్ద ఎత్తున సమీకరించి అక్టోబర్ కానీ ఢిల్లీలో పెద్ద ప్రదర్శన చేపడుతున్నామని అన్నారు. సమావేశంలో విద్యా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ .. ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాలపై మహిళలను చైతన్యవంతం చేయాల్సిన అవసరాన్ని చెప్పారు. సమావేశంలో విద్యా జాతీయ నాయకులు ఎం.భారతి, పి.ప్రభావతి, కే.ఎన్.ఆశాలత, రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణజ్యోతి, రాష్ట్ర నాయకులు బి.అనురాధ, రామేశ్వరి, టి.జ్యోతి, బి.సరళ, తదితరులు పాల్గొన్నారు.




# డైనింగ్‌హాల్ పనులకు శంకుస్థాపన

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట పట్టణంలోని 3 వార్డు యాదగిరిపల్లి గ్రామంలోని హై స్కూల్‌లో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పిల్లల భోజన సౌకర్యాల కోసం రూ.13లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోతున్న డైనింగ్ పనులకు హాల్‌కి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, స్థానిక 3 వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్, ఎస్ఎంసీ చైర్మన్ రాగిరి రాజు, స్కూల్ హెచ్ఎం రామ్మోహన్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ రాచకొండ జానకీరామ్, పాండుగం, బాలకృష్ణ, స్కూల్ టీచర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*వలిగొండ ప్రభాతవార్త :*

డీఆర్‌డీఏల సెర్ప్ ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని రెడ్లరేపాక మాందాపురం, అక్కంపల్లి, నాతాళ్ళగూడెం, లింగరాజుపల్లి, వెలువర్తి, వేములకొండ,యం తుర్కపల్లి, నర్సాపురం గ్రామాలలో ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వలిగొండ ఏడియం ఎస్కె జాని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జాని మాట్లాడుతూ .. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట మధ్యదళారులకు అమ్ముకుండా ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ.2060లు, సాధారణ రకం ధర రూ.2040ల పొందేలా రైతుల కోసం ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూతి రమేష్‌రాజ్ తెలియజేశారు. అలాగే రైతులు అకాల వర్షాలు పడుతున్నందున ఎండ బెట్టేటప్పుడు జాగ్రత్తగా టార్పాలిన్‌లు కప్పుకుని ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి మాట్లాడుతూ .. రైతులు అహర్నిశలు కష్టపడి తీరా కొనుగోలు చేసే సమయంలో ఎండకు సేద తీరేటప్పుడు నీడ వసతులు మంచినీరు, ఏర్పాట్లు చేసుకోవాలని, మిల్లుల దగ్గర లారీలు పేరుకుపోకుండా, రవాణా ఎప్పటికప్పుడు వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని కమిటీకు తెలియజేయడం జరిగింది. ఏడీఎం జాని మాట్లాడుతూ .. కొనుగోలు విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు సోలిపురం సాగర్‌రెడ్డి, గుడిసె రాజేశ్వరి నర్సింహా, ఉలడే మల్లేశం, బొడ్డుపల్లి ఉమాకృష్ణ, పసల అన్నమేరి, తుమ్మల పద్మ, బోడ లక్ష్మీబాలయ్య, శోభారాణి, కావటి త్యాగిరి, ఎంపీటీసీలు నోముల మల్లేష్, మోతె నిర్సంహ్మా, యడవెల్లి సత్తమ్మ, యాదగిరి, సామరాంరెడ్డి, పలుసం అండలు నర్సయ్య, రైతులు రాజేశ్వరిమల్లారెడ్డి, మద శంకర్‌గౌడ్, యాదిరెడ్డి, సోమిరెడ్డి, బుడిగె లింగస్వామి, మునుకుండ్ల వెంకటేష్, గంధకళ్ళ గోపాలు, మందడి ఎల్లమ్మ, కనకబోయిన నర్సింహా, వివోఏలు గీత జంగయ్య, సంతోష్, సరళ రమణ, మండి నర్సింహా, శ్రీలత,దేవేంద్ర, ధనుంజయ, రమేష్, సంఘం బంధం అధ్యక్షురాలు జువ్వగాని జ్యోతి, లలిత, రాణి, మమత, వసంత, మాధన్, రవీందర్, అశోక్, గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.



# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

*వలిగొండ, ప్రభాతవార్త :*



2019లో జరిగిన నియామకంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శి వ్యవస్థను 3 సంవత్సరాల ప్రొబేషన్ పిరియడ్ నియమించడం జరిగింది. జీవో నెంబర్ 26 ద్వారా ఒక సంవత్సరం ప్రొబేషన్ పెంచడం జరిగింది. ప్రొబెషన్ ఏప్రిల్ 11, 2023కు ముగియగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి ఏప్రిల్ 13న ప్రిన్సిపల్ సెక్రటరికి, పంచాయతీ రాజ్ డైరెక్టర్‌కు సమ్మె నోటీసులు ఇవ్వగా స్పందించకపోవడంతో ఈ నెల 28 నుండి సమ్మెకు దిగనున్నామని సోమవారం జిల్లా కలెక్టర్, ఎంపీడీవోలకు, అధికారులకు, ఉన్నత ప్రజాప్రతినిధులకు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి పలువురు మాట్లాడుతూ .. ప్రభుత్వం వెంటనే స్పందించి రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేయుచున్న పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

*తుంగతుర్తి 24 ప్రభాతవార్త*



రైతుల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2060, బి గ్రేడ్ రూ.2040 పొందాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జ పూలమ్మ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్, ఏపిఎం నర్సయ్య, ఐకెపి నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*నాగారం 24 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామంలో నాగారం గ్రామీణ ఆగ్రో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఎఫ్‌పిఓ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ ఎంపిపి గుంటకండ్ల మణిమాల సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోని మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా రోజువారిగా కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మెన్ యరాల రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, మండల నాయకులు కూరం వెంకన్న, తరాల అంజనేయులు, సర్పంచ్ ధరావత్ గణేష్, ఎఫ్‌పిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కొడవకంటి వెంకన్న, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

*నాగారం 24 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం వైస్ ఎంపిపి గుంటకండ్ల మణిమాలకు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నరసింహారెడ్డికి వేరు వేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాగారం మండల అధ్యక్షులు అరుణ్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ ఓపిఎస్ విధులు నిర్వహిస్తున్న వారిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని కోరుతూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పోస్టు కార్డులు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు శోభన్, వీరేందర్, భవాని, శ్రీను, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

మోటకొండూరు ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులు ఆందోళన చెందవద్దని జెడ్పీటిసి పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా, మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలో సోమవారం మాటురు గ్రామంలో వడగండ్ల వానకు రాలిపోయిన వరి ధాన్యాన్ని, వరి చేనును, అమనబోలులో తడిసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారిని సుబ్బూరి సుజాతతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు వడగండ్ల వానతో నష్టపోయిన రైతుల పంట పొలాలను సందర్శించడం జరిగిందని అన్నారు. కేసీఆర్ రైతుల పక్షపాతి అని అన్నారు. పంట నష్టం సంబంధించిన రైతులు ఆవేదన చెందవద్దని నష్టపోయిన రైతులకు సంబంధించిన వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు



తమ వివరాలను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటురు గ్రామ సర్పంచ్ స్వప్న స్కైలాబ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లెందుల కోఆప్షన్ సభ్యులు ఎండి బురాన్, మల్లేష్, బీస కృష్ణంరాజు, ఎర్ర మల్లేష్, ఏఈఓ వినీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

మోత్కూరు, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పసల్ బీమా పథకాన్ని తెలంగాణ రైతులకు అమలు చేసి ఉంటే ఈ నష్టాలు ఉండేవి కావని, కేసీఆర్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని బీజేపీ యాదాద్రిభువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల రైతులు రాష్ట్రంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ ఫసల్ భీమా అమలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరిగే శ్రీనివాస్, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి గౌరు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బయని రాజు, సజ్జన మనోహర్, సొల్లేటి నరేష్, దోర్నాల హరీస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబసభ్యులను ఓదార్చిన బీజేపీ రాష్ట్ర నేత నారాయణరెడ్డి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



పోచంపల్లి మండలం రామలింగంపల్లికి చెందిన గూడూరు రాంరెడ్డి, రాధ దంపతుల కుమారుడు గూడూరు మణికాంత్ రెడ్డి ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువు నిమిత్తం పిలిఫ్పీన్స్ దేశానికి గత సంవత్సరం ఆగష్టులో పిలిఫ్పీన్స్ దేశానికి వెళ్లగా శనివారం రాత్రి మణికాంత్ రెడ్డి తలకు బలంగా దెబ్బ తగిలి అనుమానాస్పదంగా చనిపోవడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి మణికాంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి వారిని ఓదార్చి, ధైర్యం చెప్పడం జరిగింది. తదనంతరం ఎంబసీ, ఏజెన్సీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పీలిఫ్పీన్స్ దేశం నుండి మణికాంత్ రెడ్డి పార్ధీవ దేహాన్ని త్వరతిగతిన ఇంటికి చేరే విధంగా చేయ్యమని వారిని కోరారు. వీరితో బీజేపీ భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ ఛిక్క కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షులు బస్వలింగం, డబికార్ సాయి, ఎలే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆధ్వర్యంలో గ్రాడ్యూయేషన్ డే

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని డి రేపాక గ్రామంలో 2022-23 విద్యా సంవత్సరం అంగన్వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న బాలబాలికలు ప్రాథమిక విద్య కోసం వెళ్తున్న సందర్భంలో గ్రామంలోని ఒకటవ, రెండవ అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం గ్రాడ్యూయేషన్ డే ను ఘనంగానే నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్యా నేర్పరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రోగ్రెస్ రిపోర్ట్ తల్లిదండ్రులకు అందజేశారు. అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రజిని, లక్ష్మితో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, కిశోర బాలికలు, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోత్కూరు ప్రభాతవార్త:



పాలడుగు గ్రామంలో మచ్చగిరి రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల మార్కెట్‌ను గ్రామసర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతులందరూ తమ ఆరుగాల కష్టార్జిత ధాన్యాన్ని రైతు మార్కెట్‌లో పోసి గిట్టుబాటు ధర పొందాలని, దళారుల వద్ద అమ్మి నష్టపోవొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు వల్లపు సైదులు, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సిహ్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్యా, మాజీ సర్పంచ్ ముక్కముల వీరయ్యా, హమాలీ సంఘం అధ్యక్షులు మిడిదొడ్డి మల్లేష్, సీఈఓ నర్సిహ్మాచారి, రైతులు బొడిగే మచ్చగిరి, గంటేపాక బుచ్చిరాములు, పబ్బు హన్మయ్యా, ముక్కెర్ల మహేష్, మర్రిపెల్లి ఉప్పేష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శిగా పాండురంగం

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారంలో రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శిగా అంకం పాండురంగం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పాండురంగం మాట్లాడుతూ .. చేనేత కార్మికుల సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని, చేనేత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పాటుపడతానని, నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన పద్మశాలి సంఘ సభ్యులకు, సంఘ ప్రముఖులు, సంఘ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు పులిపాటి వెంకటేష్ గద్వాల, ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య మోత్కూర్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, పద్మశాలి ఎమ్మెల్సీ ఎలగందుల రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నికైన మచ్చ ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా చిక్క వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కామర్తపు మురళి, ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వినూత్న నిరసన

అడ్డగూడూరు ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె కొనసాగుతోంది. అందులో భాగంగా అడ్డగూడూరు మండలం పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినూత్నతంగా ముగ్గులు వేసి, పోస్ట్ కార్డులతో నిరసన కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబిషన్ మూడు సంవత్సరాల గడువును తొలగిస్తూ రెగ్యులర్ చేస్తారని ప్రకటించి ఈ పూటకు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు దిగినట్లు తెలిపారు. బంగారు తెలంగాణలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షిస్తూ విధులు నిర్వహిస్తే చివరికి ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు మొండి చేయి చూపిందని, ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వానికి తెలియజేశారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దర్శనాల అంజయ్యా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి, ఎంపీటీసీ పెండెల భాతరమ్మ, ఎంపీడీఓ చంద్రమౌళి, మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ఉప సర్పంచ్ వడకాల రణధీర్‌రెడ్డి, వార్డు సభ్యులు బైరెడ్డి నర్సిరెడ్డి, దాసరి బాలరాజు, సోమిరెడ్డి కరుణ పురుషోత్తంరెడ్డి, గూడెపు రేవతి పరమేష్, కార్యదర్శి కృష్ణయ్యా, ఆసుపత్రి సిబ్బంది రాజీవ్ హెల్త్ అసిస్టెంట్, పిహెచ్‌ఎన్ శారద, హెల్త్ అసిస్టెంట్ జానకిరాములు, రాని, విజయ, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిల్, కంటి డాక్టర్ భార్గవి, డాట ఎంట్రీ ఆపరేటర్ ఉమా మహేశ్వరి, గ్రామ సంఘ బంధం అధ్యక్షురాలు భూవమ్మ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల అరెస్టును తీవ్రంగా ఖండించిన ఊడుగు మల్లేష్

అడ్డగూడూరు ప్రభాతవార్త:

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలను సోమవారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తుంగతుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు ఊడుగు మల్లేష్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ప్రజాసమస్యలను తెలియజేస్తూ నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతున్నటువంటి వైఎస్ షర్మిలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రజా సమస్యల పట్ల ప్రశ్నిస్తున్నటువంటి గొంతుకలను నొక్కి వేడయం అప్రజాస్వామికమని అన్నారు. అవినీతి పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయని, షర్మిలను వెంటనే విడుదల చేయాలని ఊడుగు మల్లేష్ డిమాండ్ చేశారు.

# జాలలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన మొగిలిరాజు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.60వేలు చెక్ సోమవారం స్థానిక ఉపసర్పంచ్ నరసింహులు అందజేశారు. ఈ కార్యక్రమంఒలో అధ్యక్షులు కొన్యాల మల్లారెడ్డి, స్థానిక వార్డు సభ్యులు కొన్యాల పరమేశ్వర్‌రెడ్డి, బాలా చారి, మొగిలి వెంకటయ్యా, కొల్లూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను సర్వీస్ క్రమబద్ధీకరించాలని తుర్కపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ముగ్గులు వేసి నిరసన తెలిపారు. అనంతరం చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపరతం అందజేశారు. అనంతరం పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రికి ఉత్తరాలు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజర్ చేసి నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్‌గా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీనితోపాటు ఓపీఎస్‌లను కూడా జేపీఎస్‌లుగా మార్చి వారిని కూడా రెగ్యులర్ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన విధంగా నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ కాలాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఉత్తమ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడానికి తాము ఎంతో శ్రమిస్తున్నట్టు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులను సర్వీస్ క్రమబద్ధీకరించి 9355 మంది కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దార మహేందర్, శ్రీనివాస్, సందీప్‌రెడ్డి, వెంకటేష్, సుప్రజ, సురేష్, లాలయ్య, కొండయ్య, మహేష్, రోజా, బాలరాజు, సోమేశ్ నాయక్, నాగరాజు, మధు, ఆంజనేయులు, సాయికుమార్, అల్తాఫ్, మని ప్రసాద్, స్వరూప, చంద్రమౌళి, అరుణ్‌కుమార్, గణేష్, జ్యోతి, శిరీష, సాయిలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, భీమా సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కారోబర్లు, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా ప్రత్యేక హోదా కల్పించి కనీస వేతనం 21,500 ఇవ్వాలని, గ్రామపంచాయతీ నిధుల నుండి కాకుండా నేరుగా వేతనాలు ప్రభుత్వమే సిబ్బంది అకౌంట్‌లో వేయాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది ఎవరైనా మరణిస్తే వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోరెడ్డి యాదిరెడ్డి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వేగవంతం చేయాలి



**రాజాపేట ప్రభాతవార్త:**
యాసంగిలో రైతులు పండించిన ధాన్యం అకాల వర్షాల వల్ల ధాన్యం నీట మునిగే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటును వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంట నేలపాలు కాకముందే ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకొని అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో రైతులకు సరిపడే విధంగా గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్స్, టెంట్ సౌకర్యం, మంచినీటి వసతి ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మసిరెడ్డి సురేందర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు సుధాకర్‌రెడ్డి, యువజన సంఘం నాయకులు జంగ శ్రావణ్, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాజాపేటలో హరే రామ నామ సంకీర్తన



**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం శతకోటి హరే రామ నామ జప యజ్ఞం సామూహిక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. మర్క్కు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరి రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. మాడిశెట్టి సత్యనారాయణ, నాళ్ళ శేఖర్, బెజూగం చంద్రశేఖర్, బీర్రు శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, లక్ష్మణ్, ఆనందం, భద్రయ్య, ఎక్కల దేవి నర్సింలు, పబోజు రాధమ్మ, బీర్రు భాగ్యలక్ష్మి, మహిలలు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రసాద దాత ఎక్కల దేవి వెంకటేశం చంద్రకళ దపంతులు ప్రసాదం అందజేయగా భక్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మొదటగా ఆలయ అర్చక స్వాములు ఉత్తమ వైదిక పురోహిత నంది అవార్డు గ్రహీత, చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. స్థాపిత దేవాతా పూజలకు మంగళహారతి అష్టోత్తర పూజలను నిర్వహించారు.

# నిత్యదీపారాధనకు మూడు కాటన్ల నూనె బహుకరణ

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో నిత్య దీపారాధన కొరకు 3 కాటన్ల నూనెను ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ ఆ ధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇడెం రాధ, కటకం పాండు సమక్షంలో దేవాలయ అధ్యక్షులు రాచకొండ స్వామికి అందజేశారు. అనం తరం కమిటీ వారు శాలువాతో సత్కరించి అభినందించారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల దత్తాయిపల్లి శక్తి కేంద్రం వేలుపల్లిలో గల 79 బూత్ స్వశక్తీకరణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పన్నా ప్రముఖ శక్తి కేంద్రం ఇంచార్జ్ ధ్యానబోయిన వెంకటేష్ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బొమ్మలరామారం మండల ఇంచార్జ్ ధ్యానబోయిన సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి గుగులోతు ధూప్ సింగ్‌నాయక్, బూత్ అధ్యక్షులు ధ్యానబోయిన అచ్చయ్య, బర్మా జంగయ్య, ఏనుగు వెంకటేష్, జిల్లా ఆంజనేయులు, గుగులోత్ కుంభ, ధరవత్ బాలాజీ, నాయకులు ధనబోయిన ఎల్లేష్, ధ్యానబోయిన సత్తి తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి ఎస్ఐని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా అధికార ప్రతినిధి భూషి మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమార్పిఎస్ మండల అధ్యక్షుడు జేరిపోతుల యాదగిరి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం మండలంలోని మిగిలిన గ్రామాలలో గ్రామ కమిటీలను ఈనెల 15లోపల పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం ఎస్ఐ రాఘువేంద్ర గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మోత్కుపల్లి రవి, మండల ప్రధాన కార్యదర్శి జాలిగం క్రాంతికుమార్, మండల అధికార ప్రతినిధి కొండాపురం నగేష్, మండల ఉపాధ్యక్షులు పాంగల కరుణాకర్, మోత్కుపల్లి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట హనుమాన్ వాడలో క్యాన్ల పంపిణీ

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో పుట్ట హనుమాన్ శివాలయం మెయిన్ బజార్లో బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో సోమవారం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం, నాయకులు బీర్రు లవన్‌కుమార్, ఎక్కల దేవి వెంకటేష్, పొట్ట బత్తిని వెంకటేష్, కుల పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరం ప్రారంభం

తిరుమలగిరి 24 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీలోని 13వ వార్డులో కమ్యూనిటీహాల్ నందు రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కౌన్సిలర్ పత్తేపురం సరిత నాగార్జున సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా అంధత్వ నివారణ కోసం వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాల పైబడిన అవసరమున్న వారికి ఉచితంగా మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, సంధ్యారాణి, ప్రవళిక,



నర్సింహ్మారెడ్డి, రమాదేవి, పూర్ణశేఖర్, విజయ్, ధనమ్మ, వార్డు ఆఫీసర్, వెంకన్న, బాబు, ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు, ఆర్‌పిలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి



నాగారం 24 ప్రభాతవార్త

నాగారం మండల కేంద్రంలో ఇటీవల చనిపోయిన పుల్లగూరి వెంకటరెడ్డి కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బొబ్బిలి శివకుమార్ ప్రమాదవశాత్తు చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు కొడుకు కూతురు ఉన్నారు. వారికి రెండు లక్షల రూపాయలు ఆర్థికసాయం అందజేస్తూ మృతుని కుటుంబానికి వారి తల్లిదండ్రులకు రెండు డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని ఆదేశించి సహృదయాన్ని చాటుకున్నారు. అనంతరం గ్రామంలో కలియ తిరుగుతూ గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గండగాని అంబయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఎలుక సైదులు, అనంతుల వెంకన్న, దేవరకొండ మురళి, చిప్పలపల్లి రాములు, మల్లేష్, గద్దల సైదులు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగియుండాలి

### -బిఎస్‌పి రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజు

ఉట్లపల్లి(మిర్యాలగూడరూరల్).ఏప్రిల్ 24 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన కలిగియుండాలని బిఎస్‌సి రాష్ట్ర నాయకులు డాక్టర్ జాడి రాజు అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు యువత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకొని, చక్కటి విద్యనభ్యసించినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. దేశంలో శాసన నిర్మాణశాఖ, కార్యనిర్వాహకశాఖ, న్యాయశాఖతో పాటు రాజ్యాంగ బద్ద సంస్థలన్నీ రాజ్యాంగం ప్రకారం జరుగుతాయనే విషయాన్ని గుర్తించాలని కోరారు. కుల,మత, జాతి, ప్రాంత, భాష, లింగబేధాలకు అతీతంగా దేశ పౌరులందరికి అంబేద్కర్ రాజ్యాంగంలో సమాన హక్కులు కల్పించినట్లు పేర్కొన్నారు. స్వార్థ శక్తులతో విచ్చిన్నమవుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే నిరంకుశత్వం రాజ్యమేలే ప్రమాదం ఉందన్నారు. ఉట్లపల్లి సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో పాశం నరేష్‌రెడ్డి ప్రధానోపాధ్యాయులు తిరుపతినాయక్, చింతగిరి,చైతన్య, పుట్టల సందీప్, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, కిరణ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోస్టు కార్డులతో నిరసన

తిరుమలగిరి 24 ప్రభాతవార్త




తిరుమలగిరి మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబెషన్ పీరియడ్ నాలుగు సంవత్సరాలు పూర్తయినందున రెగ్యులర్ చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సోమవారం పోస్టు కార్డులు పంపించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నాగరాజు, సురేష్, బాబులాల్, సరిత, రాధిక నాగలక్ష్మి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

మద్దిరాల 24 ప్రభాతవార్త



ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా రైతు బంధు కో ఆర్డినేటర్ ఎస్.ఏ.రజాక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మండలంలో ప్రతి గ్రామం నుండి ఉదయం 8.30లకు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిపి అనంతరం తుంగతుర్తిలో జరిగే నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి వెయ్యి మంది జన సమీకరణ జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బెజగం శ్రీరాంరెడ్డి, జిల్లా నాయకులు గుండ్ల వెంకన్న, వీరస్వామిగౌడ్, గ్రంథాలయం డైరెక్టర్ దుగ్యాల రవిందర్‌రావు, మండల అధికార ప్రతినిధి వెంకన్న, మధుసుదన్‌రెడ్డి, సర్పంచ్ దామెర వెంకన్న, వెలుగు వెంకన్న, ఎంపిటిసి చుంచు అవిలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు తిరుమల్‌రావు, యాకయ్య, వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

### -డిఈ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డిఈ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్‌శాఖ అనుబంధంగా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు సమ్మె నేపథ్యంలో ఎస్మాచట్టం అమలులో ఉందన్నారు. సమ్మె కారణంగా ఆర్టిజన్ సిబ్బంది విద్యుత్ సబ్‌స్టేషన్ల ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల దగ్గర సమస్యలు కల్పించే అవకాశం ఉందని, రైతులు, వినియోగదారులు అలాంటి చర్యలను ఫోటో వీడియో తీసి విద్యుత్ అధికారులకు చేరవేయాలని కోరారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా డిపార్ట్మెంట్ ఇతర సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



తెలుగు మీడియం ప్రైవేట్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులు 23 ఏళ్ల అనంతరం స్థానిక వైష్ణవి గ్రాండ్ వేదికగా మళ్లీ కలిసిన ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. 1999-2000 బ్యాచ్‌కు చెందిన ఈ విద్యార్థులు టెన్త్ అనంతరం తమ భవిష్యత్ కోసం ఉన్నత విద్యనభ్యసించేందుకు వెళ్లారు. వివిధ హోదాల్లో ..విదేశాల్లో స్థిరపడి పూర్వ విద్యార్థులంతా మళ్లీన కలిసి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన వేడుకకు సుమారు 80మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు తెల్ల ధనుంజయ్య, కరుణాకర్‌రెడ్డి, చాపల శ్రీనివాస్, అదే విధంగా పూర్వ విద్యార్థులు లక్ష్మణ్, ప్రకాష్, లోకేష్, అనిల్, తౌఫిక్, కోడిరెక్క నాగేందర్, ముత్యాలు, నాగేందర్, ప్రభాకర్,గాంధీ, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విఓఎల నిరవధిక సమ్మె

త్రిపురారం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



మండల విఓఎల అధ్యక్షులు పడిశెల సైదులు మాట్లాడుతూ గ్రామాల్లో విలువైన సేవలందిస్తున్న విఓఎలు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా వేతనాలు పెంచకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే విఓఎల సమస్యలు పరిష్కరించేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. సోమవారం ఒంటికాలు మీద విఓఎలు వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చల్లా పుష్పలత, ధనలక్ష్మి,ఏడుకొండల్,స్వామినాయక్, కుమారి, శిరీష, అనిత, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్‌కు సెలవు

తిరుమలగిరి 24 ప్రభాతవార్త

తిరుమలగిరి మార్కెట్‌కు సోమవారం అధిక ధాన్యం వచ్చినందున ధాన్యం ఎగుమతుల దృష్ట్యా మరియు భారీ తుఫాన్ హెచ్చరికలు ఉన్నందున వ్యాపారస్తుల కోరిక మేరకు 25వ తేదీ మంగళవారం నాడు మార్కెట్ యార్డుకు సెలవు ఉంటుంది. కాబట్టి రైతులు మార్కెట్‌కు ఏలాంటి సరుకులు తీసుకరావద్దని మార్కెట్ ఇన్‌చార్జి సెక్రటరీ డి.సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ మార్కెట్‌కు సరుకులు తెచ్చిన యెడల ఖరీదు, కమిషన్ దారులే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. తిరిగి 26వ తేది బుధవారం నాడు ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు వచ్చే సరుకులను మాత్రమే అనుమతించబడునని ఈ విషయాన్ని రైతులు గమనించాలని ఆయన కోరారు.

# ప్రజాహితం కొరకే సామాజిక సేవ తప్పు..రాజకీయాల కొరకు కాదు

## -బిఎల్అర్ జోడోయాత్ర అపూర్వ స్పందన

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



సామాజిక సేవే ధ్యేయంగా గత దశాబ్ధకాలం నుండి మిర్యాలగూడ నియోకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ తనవంతుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వాటిని వినియోగించుకున్న ప్రజలు మదిలో నేనున్నానని ప్రముఖ సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ఫ్లోర్లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదిల శ్రీనివాస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న జోడోయాత్రలో చేపట్టిన పాదయాత్రకు అశేష ప్రజానీకం, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానుల కోలాహాలం మధ్య సోమవారం మండలంలోని వాల్యాతండా నుండి నాన్యితండా, సామ్యతండా, భూల్లునాయక్తండా, అన్నారం క్యాంపు, అన్నారం, గద్దగుడుతండాకు చేరుకుంది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికార దాహంతో కొందరు కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయాలని చూస్తున్నారని, అది ప్రజలందరూ గమనిస్తున్నారని, నా బలం బలహీనత మీరేనని భావోద్వేగంతో మాట్లాడారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండే వారందరికి తాను ఎల్లవేళలా వెన్నంటి ఉంటానని, తన సొంత ఖర్చుతో చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలను మీ అశీర్వాదంతో కొనసాగిస్తానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తామని, పేదలందరికి సంక్షేమ ఫలాలందేలా కృషి చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేలా కార్యకర్తలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రత్నకుమారిచలపతిరావు, సిద్దూనాయక్, మాజీ ఎంపిపి ఎస్కె జిందా,మోతిలాలు, మాజీ సర్పంచ్ వెంకటయ్య, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్రెడ్డి, తులారంసింగ్, భీమానాయక్, బిక్షానాయక్,బాలునాయక్, రవినాయక్, సైదాచారి, మధుసూదన్రెడ్డి, బిక్షపతి, మధుయాదవ్, లక్పతినాయక్, సర్పంచులు, ఎంపిటిసిలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

*చింతపల్లి(మిర్యాలగూడరూరల్), ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయని సర్పంచ్ భాణావత్ లలితాసక్రునాయక్ అన్నారు. సోమవారం సర్పంచ్ యూత్ అధర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ధీరావత్ లక్ష్మితులసీరాంనాయక్, పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, ఉపసర్పంచ్ చంద్రకళ, శ్రీకాంత్, వార్డు సభ్యులు బట్టు దాసు, గుమ్మడవెల్లి రాములు, రామకృష్ణ, సైదులు, మధు, మట్టమ్మ, లక్ష్మమ్మ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల అహ్వానం

*త్రిపురారం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని ఎస్టి మిని గురుకుల బాలికల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో ప్రవేశం పొందగోరే విద్యార్థులు వచ్చే నెల 4లోగా దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రశ్రీలాదేవి అన్నారు. సోమవారం అమె మాట్లాడుతూ ఒకటవ తరగతిలో 30 సీట్లు, రెండవ తరగతిలో ఒకటి, మూడవ తరగతిలో ఒకటి, ఐదో తరగతిలో 3 సీట్లు ఖాళీగా ఉన్నాయని, మండల పరిధిలోని అర్హులైన విద్యార్థినిలు సంబంధిత ధృవపత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

# నిరుద్యోగుల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలి

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్యాదవ్

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 24:*



ఈనెల 28వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రాగణంలో జరిగే నిరుద్యోగుల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షలు గౌని రాజారమేష్యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలోని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగుల పొట్టను కొట్టిన ప్రభుత్వం కేసీఅర్ ప్రభుత్వమన్నారు. పరీక్షా పేపర్లు లీకేజీ కావడం వల్ల విద్యార్థులు, నిరుద్యోగులు ఎంతో నష్టపోతున్నారని వాపోయారు. అదే విధంగా యూత్ జూడోఉ బూత్ జూడోను ఈనెల 30న ప్రతి నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ నాయకులు పూర్తి చేయాలన్నారు. 28న జరిగే నిరుద్యోగుల నిరసన ర్యాలీకి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు దేపావత్ శివాజీనాయక్, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉపాధ్యాక్షులు మేరావత్ మునినాయక్, మందుల సైదులు, గోలి నాగరాజు, గుర్రం అమరేందర్రెడ్డి, జగదీష్రెడ్డి, పృద్వీరెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్యాదవ్, చందు, రాజశేఖర్రెడ్డి, కూరాకుల శ్రీను, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# బేటీ బచావో... బేటీ పడావో కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 24:*



అనుముల ప్రాజెక్టు పరిధిలోని హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(ఎమ్అర్సీ)లో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో గంధం పద్మావతి బాల్య వివాహాలు, సెలవల ప్రాముఖ్యత, వ్యక్తిగత శుభ్రత, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎక్కువగా మంచినీరు తీసుకోవాలని, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీల్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అదే విధంగా యోగా, ధ్యానం నేర్చుకోవాలని, దేశభక్తి కలిగి ఉండాలని, పెద్దల యెడల గౌరవభావంతో ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. 10వ తరగతి ఎగ్జామ్స్ అయిపోయిన పిల్లలు మహిళా ప్రాంగణం నల్లగొండలో కంప్యూటర్ శిక్షణ్ర, టైలరింగ్, బ్యూటీషన్ కోర్సులకు పేర్లు నమోదు చేసుకొని ఎండాకాలం సెలవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడబ్ల్యుటీ వజ్రమ్మ, హెచ్ఎమ్ వెంకటరమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, కిశోర బాలికలు, బాలురు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే అన్ని రంగాల్లో అభివృద్ది

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*రామన్నపేట, ఎప్రిల్24 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ హయాంలోనే రాష్ట్రంలో అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందని స్దానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. సోమవారం ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. అభివృద్ధి పనులను యుద్దప్రాతిపదికన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు రామన్నపేట మండల అభివృద్ధికి అధిక నిధులు వెచ్చిస్తున్నట్లు, మండల కేంద్ర ం నుండి అమ్మనబోలు వరకు, లక్ష్మాపురం రోడ్డు నుండి మరమ్మత్తులకు 33లక్షలతో పనులు నిర్వహించనున్నట్లు, అలాగే చిట్యాల-భువనగిరి రోడ్డు నుండి జైకేసారం వయా సిరిపురం రోడ్డు మరమ్మత్తులకు 4కోట్ల 15లక్షల నిధులను వెచ్చిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ.టీ.సి పున్న లక్ష్మిజగన్మోహన్, ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతి, సింగిల్విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, టీఆరెస్ మండల అద్యక్షులు మందడి ఉదయ్రెడ్డి, వైస్ ఎం.పి.పి నాగటి ఉపెందర్, మార్కెట్ వైస్చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల అద్యక్షులు బొక్కా మాధవరెడ్డి సర్పంచులు. ఎం.పి.టి.సిలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజ భాగస్వామ్యం అవసరం

*రామన్నపేట, ఎప్రిల్24 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరమని శ్రీహిందూ కళాశాల ప్రిన్స్పాల్ పనకంటి భాస్కర్రావు స్పష్టం చేశారు. మండలంలోని ఎన్నారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉపాద్యాయుల-విద్యార్దుల తల్లిదండ్రుల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని ప్రజాప్రతినిధులతో కలిసి పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. సర్పంచి మెట్టు మహేంధర్రెడ్డి, పాఠశాల ప్రధానోపాద్యాయులు బి.రాజగోపాల్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం తరగతుల వారిగా విద్యార్దుల ప్రగతి నివేదికను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టీ.సి ఏనుగు పుష్ప, ఉపసర్పంచి పల్సం భిక్షం పాఠశాల ఉపాద్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దూరప్రాంతాలనుండి వచ్చే వారికి ఎంతో ఉపయోగకరము

*నార్కట్పల్లి, ఎప్రిల్ 24 ప్రభాతవార్త*



దూర ప్రాంతాలనుండి వచ్చే విద్యార్ధులకు, తల్లిదండ్రులు, సందర్శకులకు త్రాగు నీటి సదుపాయం ఎంతో ఉపయోగకరమని మహాత్మాగాంధి విశ్వవిద్యాయలం రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ముఖద్వారం వద్ద చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఎండల తీవ్రత దృష్ట్యావిద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఓఎస్డి ఆచార్య అల్వాల రవి, డా॥అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥కె.అరుణ ప్రియ, ఎన్ఎస్ఎస్ యునిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ఒగ్గు సైదులు ఇతర అధ్యాపకులు విద్యార్ధులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*నార్కట్పల్లి, ఎప్రిల్ 24 ప్రభాతవార్త*



పేద వారి ఇంటి వెలుగు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నెమ్మాని గ్రామ సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని నిమ్మాని గ్రామంలో రెండవ విడదత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.గ్రామంలోని ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా వైద్యసిబ్బంది మరియు గ్రామ పాలక వర్గ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి శ్రీరాములు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో లోకజ్ఞానం పెంచేందుకు కృషి చేయాలి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)

వేసవి సెలవుల్లో విద్యార్థులు విద్యకు దూరం కాకుండా రాత మరియు ధారాళంగా చదవడంతో పాటు ప్రతి రోజు దిన పత్రికలను చదివించి లోకజ్ఞానాన్ని పెంచుకునే నైపుణ్యాన్ని పెంపొందించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్వతం బడిలో చేపడుతున్న మన ఊరు మన బడి పనులను ఆయన పరిశీలించిన అనంతర ం 2022-23 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రగతి పత్రికలను పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థులకు అందజేసి మాట్లాడారు.వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.రాబోవు విద్యా స ంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో



పంపాలని కోరారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు వినత, శ్రీకరణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరీని విజయవంతం చేయండి

చౌటుప్పల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ నెల 25న మునుగోడులో నిర్వహించడం జరుగుతుందని, మండలం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి రావాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ కోరారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మునుగోడులో ఉదయం నిర్వహించే సభకు జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరౌతున్నారని, ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సైతం ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. మునుగోడుకు వచ్చే ప్రతి కార్యకర్త, నాయకులు విధిగా గులాబి దుస్తులు ధరించి రావాలన్నారు. ఈ సమావేశంలో చిన్నం బాలరాజు, దొడ్డి లింగస్వామి, యాట కృష్ణ, తగరం వెంకటేశం, పిట్టల శంకరయ్య, నీల శేఖర్ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి ఆర్థిక ప్రగతి సాధించాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి కోరారు. చౌటుప్పల్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి, పంతంగి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల మాటలను నమ్మవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంను విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సహకార సంఘం డైరెక్టర్లు పబ్బతి వెంకటేశం, సప్పిడి వెంకట్‌రెడ్డి, బాతరాజు సాయిలు, బొడ్డు పొద్మ, ఆయా గ్రామాల సర్పంచుల బాతరాజు సత్యం, పెద్దిటి హేమలత చంద్రారెడ్డి, ముద్దం సుమిత్ర సత్తయ్య, ఎంపిటిసి బాతరాజు ఇందిర సంజీవ, వార్డు సభ్యులు చీర్క అలివేలు, కాకి సుందరయ్య, లింగారెడ్డి, సహకార సంఘం కార్యదర్శి ఎరుకల రమేష్‌గౌడ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, ఆయా గ్రామాల రైతులు బీమిడి మల్లారెడ్డి, శాగ అంజిరెడ్డి, శాగ మల్లారెడ్డి, బీమిడి యుద్ధంరెడ్డి, మల్లేశం, శ్రీను, తదితరులున్నారు.

## దామాషా ప్రకారం టిక్కెట్లు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



రజకులకు జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చే ఏకైక పార్టీ బిఎస్పీ అని మండల ఉపాధ్యక్షుడు బెక్కంటి గణేష్ అన్నారు.సోమవారం మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో నిర్వహించిన నూతన చాకలి ఐలమ్మ రజక సంఘం తొలి సర్వసభ్య సమావేశానికి ఆయన గౌరవ అతిథిగా హాజరయి మాట్లాడారు.రజకుల అభివృద్ధికి బిఎస్పీ పార్టీ నుండి అన్ని విధాలుగా సాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో కూడా రజక సంఘాలు ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని సంఘ సభ్యులు అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, శ్రవణ్ కుమార్, యాదయ్య, నరసింహ, భద్రయ్య, ధనుంజయ, రాములు, కిష్టయ్య, భిక్షమయ్య, సత్తయ్య, గణేష్, సునీల్, అరుణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ పద్మశాలి అనువంశిక సంఘం నూతన కార్యవర్గం

చౌటుప్పల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



చౌటుప్పల్‌లోని శ్రీ మార్కండేయ పద్మశాలి అనువంశిక సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా చిరందాసు ధనుంజయ్య, అధ్యక్షులుగా గోశిక స్వామి, ఉపాధ్యక్షులుగా తడక సురేఖ, గోశిక పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా గుర్రం నర్సింహ, సహాయ కార్యదర్శిగా జెల్లా రమేష్, కోశాధికారిగా గోశిక భిక్షపతి, కార్యవర్గ సభ్యులుగా గోశిక రవి, మిర్యాల సత్తయ్య, జెల్లా శ్రీనివాస్, మహిళా సభ్యురాలిగా బడుగు సావిత్రి, లీగల్ అడ్వయిజర్‌గా బాల్యం వెంకటావలపతి, గౌరవ సలహాదారులుగా కర్నాటి శంకరయ్య, గోశిక సత్యనారాయణలు ఎన్నికయ్యారు. సమావేశంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు కందగట్ల భిక్షపతి, చిరందాసు ధనుంజయ్య తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి అండగా....

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



ఇటీవలి మతి చెందిన మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన దేవరకొండ యాదయ్య వారి కుటుంబానికి అండగా వారికి భహుజన సమాజ్ పార్టీ అక్కెనపల్లి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు.కార్యక్రమంలో నల్లగొండ ఇంచార్జ్ ఆదిమల్ల గోవర్ధన్, మండల కన్వీనర్ ఆకవరం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బెక్కంటి గణేష్ ప్ర.కార్యదర్శి వంగాల లక్ష్మణ్, అక్కెనపల్లి బూత్ అధ్యక్షుడు మంద పరశురాములు, మంద వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



భారతీయ జనతాపార్టీ అక్కెనపల్లి ప్ర.కార్యదర్శి దేవరకొండ ఉపేందర్ తండ్రి యాదగిరి చారి అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి పజ్జూరు వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొరవి శంకర్ , ఓబిసి సెల్ జిల్లా కమిటీ కార్యదర్శి కోణం సత్యం మరియు ఇతర నాయకులు ఆయన నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సంతాపం తెలిపిన వారిలో ఓబిసి మండల అధ్యక్షుడు అక్కెనపల్లి సత్తయ్య, ఉపాధ్యక్షుడు మేడిపల్లి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు కావటి సత్యం, మిడిదొడ్డి లింగయ్య, ప్ర.కార్యదర్శి మర్రి రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వారికి 50 కేజీల బియ్యం అందజేయడంతో పాటు వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

## జెండా పండుగకు సర్వసిద్ధం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సూచనల మేరకు నేడు అన్ని గ్రామాలలో కూడా బిఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించి జెండా పండుగను జరుపుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డికరుణాకర్ రెడ్డి కోరారు.ప్రతి గ్రామంలో కూడా జెండా దిమ్మెలను అందంగా అలంకరించి జెండాలను ఆవిష్కరించి గులాబి దుస్తుల్లో గ్రామాల్లో ర్యాలీలను ఏర్పాటు చేయాలని, అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నకిరేకల్ లో నిర్వహించనున్న ఆత్మీయ ప్లీనరీకి మండల నాయకునాయకులంతా తరలి రావాలని ఆయన కోరారు.ఇప్పటికే చాలావరకు గ్రామాలలో ఏర్పాట్లు పూర్తయినట్లు ఆయన అన్నారు.ఈ నెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, నకిరేకల్ నియోజకవర్గంలో కూడా ఏర్పాటు చేస్తున్న భారీ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

## పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో మే 1 నుండి 5 వరకు జరిగే ఎరుకల నాంచారమ్మ జాతరకి సంబంధించిన గోడ పత్రికలను ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామంలో ఎరుకల సంఘం జిల్లా కార్యదర్శి కూరకుల మల్లికార్జున్ ఆధ్వర్యంలో టంగుటూరు గ్రామ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ అధ్యక్షతన సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం చిన్నకులాల, వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.

## రైళ్లపై రాళ్లు రువ్వితే కఠిన చర్యలు

ఆలేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:




వందే భారత్ రైలుపై ఇటీవల పలుచోట్ల రాళ్ల దాడులు జరగడం కొన్ని చోట్ల రైల్వే ఆస్తుల ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో రైల్వే ఆస్తులు పరిరక్షణకై సౌత్ సెంట్రల్ రైల్వే ఆర్‌పీఎఫ్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ రైల్వే స్టేషన్ ఆలేరు రాములు ఆధ్వర్యంలో కళాబృందం వారిచే సోమవారం బీసీ కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో గుండ్ల గూడెం సమీపంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నడుస్తున్న రైళ్లపై రాళ్లు విసరటం వలన జరిగే అనర్థాలు, అలా చేసిన వారికి విధించే శిక్షలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది. రైల్వే క్రాసింగ్ వద్ద పట్టాలు దాటడం వల్ల జరిగే ప్రమాదాలు గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ పోలీసులు, కళాజాత బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పేదలకు వరం

ఆలేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:



సీఎం సహాయనిధి చెక్కులు పేదలకు వరం అని ఆలేరు బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. సోమవారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, 6వ వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, బీఆర్‌ఎస్ టౌన్ యూత్ అద్యక్షులు పూల శ్రవన్, బింగి గణేష్, దయ్యాల సంపత్, ఎండి ఫయాజ్, జింకల భరత్‌యాదవ్, ఎండి మహమూద్, మల్లేష్, సీసా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపికి వినతి

దేవరకొండ,24ఎప్రిల్,ప్రభాతవార్త:

గ్రామ సంఘాలలో పనిచేస్తున్న వివోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఎంపిపి నల్లగాసు జానుయాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, సెర్ఫ్ నుండి ఐడికార్డులు ఇవ్వాలని,సాధారణ భీమా 10లక్షలు, అర్హత కలిగిన వివోఏలను సిసిలుగా ప్రమోట్ చేయాలని వినతి పత్రంలో



పేర్కొన్నట్లు తెలిపారు. వినతి పత్రం ఇచ్చినవారిలో వివోవోఏలు వెంకటయ్య, రామదాస్, నగేష్, జంగమ్మ, స్వప్న, దశరథ, నిరంజన్‌రెడ్డి, చెన్నయ్య, కొండలమ్మ, సుశీల, రామస్వామి, తదితరులు ఉన్నారు.

## మద్దతు ధర చెల్లించేందుకే కొనుగోలు కేంద్రాలు: చైర్మన్


ఆలేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:



రైతాంగం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర చేలించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేషం అన్నారు. సోమవారం మండల కేంద్రం మంతపురి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ గ్రామాన వద్ద కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, గ్రామ సర్పంచ్ పారుపల్లి లావణ్య, సింగల్ విండో డైరెక్టర్ కుళ్ల సిద్దులు, కుందుల శంకర్, పెరపు సత్తయ్య, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అద్యక్షులు పెరపు రాములు, వెంకటేష్, చెక్క సూరి, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ లక్ష్మీపతిరెడ్డి, కుల్ల వెంకటేస్, కుండే సంపత్, దొంతుల ఎల్లేష్, వట్టిపల్లి సిద్దిరాజు, పల్లె మహేస్, సంగి నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సీనియర్ ఇన్స్పెక్టర్

పెన్‌పహాడ్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చీదెళ్ల పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోఆపరేట్ డిపార్ట్మెంట్ సీనియర్ ఇన్స్పెక్టర్, జిల్లా మానేటరింగ్ అధికారి చంద్రకళ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని, కాంటాలు వేయడం వేగవంతం చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అంతకుముందు సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈఓ సంధ్యతో కలిసి సందర్శించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, రైతులు కొండా శ్రీకాంత్, రంగినేని మోహన్‌రావు, గుడిపురి పవన్, నాగరాజు, సిబ్బంది లక్ష్మణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నుంచి ప్రధాన కార్యదర్శిని తొలగింపు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి చెరుకుపల్లి నాగేశ్వరరావును తొలగించినట్లు మండల ప్రెస్ క్లబ్ కమిటీ అద్యక్షులు ఒగ్గు సోమన్న ఆదివారం తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రెస్ క్లబ్ గౌరవ అద్యక్షులు దనియాకుల వెంకటేశ్వర్లు ఆదేశానుసారం సభ్యులు చేసిన ఏకగ్రీవ తీర్మాణంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. నాగేశ్వరరావు తన స్వార్థం కోసం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పదవిని అడ్డుపెట్టుకొని మండలంలో విస్తృతంగా తిరుగుతూ దిగజారుడు కార్యకళాపాలు అనుసరిస్తూ మండల ప్రెస్ క్లబ్ కమిటీ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నందున అతడిని మండలం ప్రెస్ క్లబ్ కమిటీ నుంచి తొలగించమని తెలిపారు. ఈ కమిటీ సమావేశాన్ని ప్రెస్ క్లబ్ గౌరవ సలహా దారులు చలిగంటి పుల్లయ్య అద్యక్షతన జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు పాలకూరి రవి, బొల్లికొండ వీరస్వామి, మీసాల నాగయ్య, కొలిపాక వంశీ కృష్ణ, చట్టు వెంకటేశ్వర్లు, మచ్చ మహేష్, నన్నే పంగ్ నవీన్, కీర్తి, యలవంచయ్య, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మే 1వ తేది నుండి మేడే వారోత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. ఆయన సోమవారం నేరేడుచర్ల చిల్లేపల్లి గ్రామంలో జరిగిన ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా, కులమతాలకతీతంగా నిర్వహించుకునే ఏకైక పండుగ మేడేను కార్మికులందరు ఐక్యంగా ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో మేడే విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుందని, విశ్వకర్మ జయంతిని కార్మికదినోత్సవంగా జరుపుకోవాలని కుటిల ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక హక్కు చట్టాలను కాలరాసిన 4కార్మిక కోడ్‌లను తీసుకువచ్చిందని ఆయన ఆరోపించారు. ఈ కార్య క్రమంలో నేరేడుచర్ల మండల, పట్టణ సిపిఐ కార్యదర్శులు ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీ నివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, వెంకటరమణ, రేక ఉపేందర్, శేఖర్, రమేష్, రాజు, ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను

నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కారర్యదర్శి సిరికొండ శ్రీను కోరారు. సోమవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో అరిబండి ఓంకార్‌భవన్‌లో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1886 సంవత్సరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా8 గంటలు పనిదినాలు కావాలని అమెరికాలోని చికాగో నగరంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా సమ్మె చేసి రక్తంచిందించి కార్మికులు ఐక్యంగా పోరాడి ప్రాణత్యాగాలు చేసి సాధించగా నేడు బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 12 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడ్ రద్దయ్యేంత వరకు అలుపెరగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల లో, ఆవాసాలలో మేడే సందర్భంగా పార్టీ జెండాలను ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మామిడి నాగసైదులు, అల్వాల శ్రీధర్, బుడిగ ధనుంజయగౌడ్, బొప్పని రాణమ్మ, పాలకూర రాములమ్మ,సిహెచ్.అప్పారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శి వినూత్న నిరసన

పెన్‌పహాడ్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

మండలంలోని నిర్వహిస్తున్న జూనియర్ పంచాయితీ కార్య దర్శులు తమను రెగ్యులర్ చెయ్యాలని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గత కొద్ది రోజులుగా విదులు నిర్వహిస్తునే చేస్తున్న నిరసనలో భాగంగా సోమ



వారం మండల జూనియర్ పంచ ఆయితీ కార్యదర్శుల సంఘం అద్యక్షులు దారావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో పోస్ట్ ద్వారా రిజిస్టర్ పోస్ట్ లేటర్స్ సీఎం కేసీఆర్‌కు పంపి విన్నుతనంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రోబషన్ కాలం పూర్తిన్నందున వెంటనే జూనియర్ పంచాయితీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాల్యని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు దివ్యభారతి, సతీష్, శ్రవణ్, రమేస్, విజయ్, క్రిష్ణ, సంజయ్, వేణు, లావణ్య, కవిత, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అంతా చేనేత కార్మికులదే ..

-గ్రామీణ ఉత్పత్తులకు మంచి ఆదరణ

-మహిళా స్వయం సహాయ సంఘాలకు మరింత ప్రోత్సాహం

-ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు గట్టి డిమాండ్

-మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



**భువనగిరి, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మన ఉత్పత్తులు - మన గౌరవం విక్రయశాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాధరి కిషోర్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. గ్రామీణ ఉత్పత్తులకు ప్రజల్లో విస్తృత ఆదరణ లభిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయ సంఘాలకు ఉత్పత్తులు తయారీలో మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాలు తయారీ ఉత్పత్తుల విక్రయానికి ఈ విక్రయ కేంద్రం ఉచితంగా వినియోగించుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునేందుకు ఇదొక చక్కటి అవకాశం అని ఆయన అన్నారు. చేనేత ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి జగదీష్‌రెడ్డి భవిష్యత్తు మొత్తం చేనేతదేనని అన్నారు. సేంద్రియ ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించిన ఆయన ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సేంద్రియ ఉత్పత్తులకున్న డిమాండ్‌ను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీప్‌థివారీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉపేందర్‌రెడ్డి, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన బోయిన ఆంజనేయులు, జిల్లా అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.







## స్వర్ణ కంచి మెగా షోరూమ్‌పై చేనేత, జౌళి శాఖ అధికారుల దాడులు

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

నల్లగొండ పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాల ఎదురుగా గల స్వర్ణకంచి మెగా షో రూమ్‌లో సోమవారం చేనేత, జౌళి శాఖ రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో షోరూమ్ నందు పోచంపల్లి, ఇక్కత్, గద్వాల వస్త్రాలను నకిలీ ప్రింట్ చేసి చేనేత వస్త్రాలుగా చిత్రీకరిస్తూ అమ్ముతున్న చీరెలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారి ఎం. వెంకటేశం మాట్లాడుతూ పోచంపల్లి, ఇక్కత్, ప్రింటెడ్ చీరెలు, మ్యాన్ మేడ్ నూలుతో తయారు చేసిన గద్వాల్ చీరెలు ఒరిజనల్ గద్వాల్ చీరెలుగా చిత్రీకరిస్తూ స్వర్ణకంచిలో అమ్ముతున్నారని ఈ రెండు చీరెలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. సీజ్ చేసిన చీరెలను చెన్నైలోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపిస్తామని తెలిపారు. టెస్టు రిపోర్టు ఆధారంగా స్వర్ణకంచిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి ఇలాంటి దాడులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పేరెన్నిక గల పోచంపల్లి, గద్వాల, సిద్దిపేట గొల్లభామ చీరెలను ప్రింట్ చేస్తూ మిల్లులలో తయారైన వాటిని మార్కెట్లలో అమ్ముతూ చేనేత కార్మికులకు అన్యాయం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకు ముందు పట్టణంలోని పద్మానగర్‌లో 1985 చేనేత రిజర్వేషన్ చట్టం ప్రకారం చేనేత రంగానికి రిజర్వుడు చేసిన దోతులను మరమగ్గాలపై అక్రమంగా తయారు చేస్తున్న చెరుపల్లి యాదగిరిపై కేసు నమోదు చేసి ఆయన ఆధీనంలో నడుస్తున్న 28 మరమగ్గాలను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలోఓ జిల్లా అధికారి రంజిత్, డి. గోపాల్, ఎడిఓ గీతరాణి తదితరులు పాల్గొన్నారు.

**అధికారులను అడ్డుకున్న స్వర్ణకంచి సిబ్బంది....**

నాసిరకం, నాణ్యత లేని వస్త్రాలను అమ్ముతున్న స్వర్ణకంచి మెగా షోరూమ్‌లో నమ్మదగిన సమాచారం మేరకు చేనేత, జౌళి రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారికి తనిఖీ సమయంలో స్వర్ణకంచి సిబ్బంది అడుగడుగునా ఆటంకం కలిగించి పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీంతో అధికారి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చట్టం ప్రకారంగా ముందుకు సాగుతానన్నారు.



## పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 24:**

పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృసి చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలిలోని ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని 3.3. కోట్ల రూపాయలతో ఏరియా అస్పత్రిగా అభివృద్ధి చేసే పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఅర్ కార్పోరేట్ అస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ అస్పత్రులను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ అస్పత్రిలో అన్ని సౌకర్యాలను కల్పించి ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, పిల్లి అంజనేయులు, కోఅప్షన్ మెంబర్ చాపల సైదులు, సైదాచారి, రావులపాటి ఎల్లయ్య, జింకల హరిప్రసాద్, పెరుమాళ్ల రాంబాబు, హెల్త్ ఇంజనీర్ డిపార్డ్‌మెంట్ డీఈ, వైద్యాధికారులు, అఖల్ తదితరులు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మోటకొండూరు ప్రభాతవార్త:**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దళారీలకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. అకాల వర్షాలకు ఈదురు గాలులకు రైతులు ఇబ్బంది పడుతున్నారని, కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలని అన్నారు. రైతులు మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ.2060 పొందాలన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో చామపూర్, కదిరినిగూడెం, కాటేపల్లి, మేడికుంటపల్లి, దిలావర్ పూర్, పిఏసిఎస్ ఆధ్వర్యంలో నాంచారిపేట, ఇక్కుర్తి, జడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డిలు ప్రారంభించారు. మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండల వ్యవసాయ అధికారిని సుబ్బూరి సుజాత, కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, బోట్ల యాదయ్య, బాల్దా లింగం, భూమండ్ల ఐలయ్య, రానువు నరసింహారావు, బొబ్బల యాదిరెడ్డి, నరసింహులు యాదవ్, బీసా కృష్ణంరాజు, ఎర్ర మల్లేష్, ఏపీఓ సత్యనారాయణ, మల్లేష్, ఏఈఓలు మహిళా సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రీషుని సేవలో రాజన్న సిరిసిల్లా జిల్లా వాసులు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లందకుంట మండలం అనంతగిరి గ్రామ సర్పంచ్ పల్లె నర్సహరెడ్డి ఆధ్వర్యంలో 200ల మంది వృద్ధులు గ్రామస్తులతో యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకున్నారు. ఇటీవల గ్రామంలో బలగం సినిమా చూసిన తరువాత దేవుడి దగ్గరకు తీసుకెళ్ళాలని గ్రామస్తులు సర్పంచ్‌ను కోరడంతో వారిని యాదాద్రికి తీసుకొచ్చినట్లు సర్పంచ్ తెలియజేశారు. కాగా వీరి రాకతో యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి పరిసర ప్రాంతమంతా నరసింహా స్వామికి జై నరసింహా స్వామికి జై అనే నామస్మరణతో మారుమ్రోగింది.

